# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

ఆదివారం, 15 సెప్టెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## పీసీసీ అధ్యక్షుడిగా నేడు మహేశ్‌కుమార్‌గౌడ్ బాధ్యతలు

**హైదరాబాద్:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ బొమ్మా మహేశ్‌కుమార్‌గౌడ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించనున్నారు. మధ్యాహ్నం 2:45 నిమిషాలకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రస్తుత టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి నుంచి మహేశ్‌గౌడ్ బాధ్యతలు తీసుకుంటారని గాంధీభవన్ వర్గాలు వెల్లడించాయి. మధ్యాహ్నం 12 గంటలకు అసెంబ్లీ సమీపంలో గన్‌పార్కు వద్దకు రానున్న మహేశ్‌గౌడ్ అమరవీరులకు నివాళులర్పిస్తారని, అక్కడి నుంచి వేలాది మంది కార్యకర్తలతో ర్యాలీగా గాంధీభవన్‌కు చేరుకుంటారని తెలిపాయి. బాధ్యతలు స్వీకరించిన అనంతరం గాంధీభవన్‌లో సభ జరగనుంది. ఈ సభలో టీపీసీసీ అధ్యక్షుడు ఎ.రేవంత్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షీ, ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్, పెరుమాళ్‌లతో పాటు రాష్ట్ర కేబినెట్‌లోని మంత్రులు హాజరుకానున్నారు.

# బిల్లుల్లుగా ఆర్డినెన్సులు

20న రాష్ట్ర మంత్రిమండలి సమావేశం



- రుణమాఫీ, రైతుభరోసా, పంటల బీమాలపై చర్చ
- హైడ్రా చట్టబద్ధతపై ఆర్డినెన్స్‌కు అవకాశం
- కులగణన, రేషన్‌కార్డుల జారీకి మార్గదర్శకాల జారీ యోచన

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం ఈ నెల 20న సచివాలయంలో జరగనుంది. వ్యవసాయ రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయడం, రైతు భరోసా, పంటల బీమా, హైడ్రాకు చట్టబద్ధత కల్పించేందుకు ఆర్డినెన్స్ జారీకి ఆమోదంతోపాటు వివిధ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకోనుంది. చెరువుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా ఇప్పటివరకు 99 జీవో ద్వారా మాత్రమే కొనసాగుతోంది. ఈ సంస్థ ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఆక్రమణలను తొలగిస్తుండగా కొందరు అడ్డుకుంటున్నారు. మరి కొందరు హైడ్రాకు కూల్చివేతల అధికారమే లేదంటూ కోర్టులను ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో దీనికి చట్టబద్ధత కల్పించడానికి ఆర్డినెన్స్ ఇచ్చే అంశంపై మంత్రిమండలిలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణమాఫీని ప్రభుత్వం చేపట్టింది. రూ.2 లక్షల కంటే ఎక్కువ మొత్తమున్న వారికి మాఫీ జరగలేదు. దాంతో వీరికి దశల వారీగా మాఫీ చేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. దీనికి క్యాబినెట్ ఆమోదం తెలపాలి. పంట పెట్టుబడుల కోసం ప్రభుత్వం రైతుబంధు స్థానంలో రైతుభరోసాను ప్రవేశపెట్టనుంది. దీని అమలు, పరిమితులపై జిల్లాల వారీగా అభిప్రాయ సేకరణ చేపట్టింది. పంటలు వేసిన వారికే సాయం అందిస్తామని ఇప్పటికే వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం వానాకాలం పంట ముగింపు దశకు చేరుతున్నందున వెంటనే పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి వస్తోంది. దీనిపైనా మంత్రిమండలి చర్చించి నిర్ణయం వెల్లడించనుంది. కేంద్ర ప్రభుత్వ పంటల బీమా పథకాన్ని రాష్ట్రంలోనూ అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సీజన్ ముగుస్తున్నందున బీమా అమలు కోసం ఎలాంటి నిర్ణయం తీసుకోవాలనే దానిపైనా స్పష్టత ఇవ్వనున్నారు.

**కులగణనకు మార్గదర్శకాలు...**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం కులగణన చేపట్టాలని, మూడు నెలల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్‌కు కొత్త పాలకమండలిని నియమించింది. కులగణనకు సంబంధించిన సర్వే మార్గదర్శకాలను మంత్రిమండలి భేటీలో ఆమోదించనుంది.

### రేషన్‌కార్డులపై విధానాలు...

పేద కుటుంబాలకు రేషన్ కార్డుల జారీలో పారదర్శకతను పెంచడానికి ఇప్పటివరకున్న అర్హతలను సవరించాలనే ప్రతిపాదనపై మంత్రిమండలి సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. రేషన్‌కార్డులతో సంబంధం లేకుండానే సాధారణ ప్రజలకు ఆరోగ్యశ్రీ సేవలను సులభంగా అందించడానికి ఆరోగ్య కార్డుల జారీకి ఆమోదం తెలపనున్నట్లు సమాచారం. విద్యా కమిషన్, రైతు కమిషన్‌లకు ఆమోదంతోపాటు పాలకవర్గాల ఏర్పాటుకు నియమ, నిబంధనలను ఖరారు చేయనుంది.

### వరదలపై కేంద్ర సాయానికి వినతి

ఇటీవల భారీ వర్షాలు, వరదలతో రాష్ట్రంలో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నగరాలు, పట్టణాల్లో ముంపుతో ప్రజలూ భారీగా నష్టపోయారు. ఇప్పటికే రూ.పది వేల కోట్లకుపైగా నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేశారు. తెలంగాణకు ఉదారంగా సాయం అందించాలని, విపత్తు నిర్వహణ నిబంధనలకు సవరణ చేయాలని కేంద్రాన్ని కోరుతూ మంత్రిమండలిలో తీర్మానం చేయనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసింది. హైదరాబాద్ ఓఆర్ఆర్‌కు లోపల ఉన్న గ్రామ పంచాయతీలను సమీప పురపాలక సంఘాల్లో విలీనం చేసింది. వీటికి సైతం క్యాబినెట్ ఆమోదం తెలపనుంది.

## పదేళ్లు అధికారంలో ఉంటాం: సీఎం

'ప్రాఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్:** రాష్ట్రంలో ప్రజలు వరుసగా రెండుసార్లు అవకాశం కల్పిస్తూ వస్తున్నారని, తాము కూడా పదేళ్ల పాటు అధికారంలో ఉండి మంచి పాలనతో పేదల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు మౌలానా ఖలీద్ సైఫుల్లా రహ్మానీ రచించిన 'ప్రాఫెట్ ఫర్ ద వరల్డ్ (ప్రపంచానికి ప్రవక్త)'పుస్తకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడారు. కొందరు రాజకీయ లబ్ధి కోసం నిరంతరం విషం చిమ్ముతుంటారని..

## హైడ్రాకు ప్రత్యేక ట్రెబ్యునల్!

చైర్మన్‌గా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి

విధివిధానాల రూపకల్పనకు సర్కారు కసరత్తు



**హైదరాబాద్:** చెరువులు, నాలాలను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలపై కొరడా ఝుళిపించేందుకు ఏర్పాటు చేసిన హైడ్రా కోసం ప్రత్యేక ట్రెబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా ఈ సంస్థకు చట్టబద్ధత కల్పించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. త్వరలో జరిగే శాసనసభ సమావేశాల్లో దీనిపై బిల్లును ప్రవేశపెట్టాలని ఇప్పటికే నిర్ణయించింది. నిర్మాణాల కూల్చివేత సందర్భంగా హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలవుతున్నాయి. దాంతో అక్కడ కేసుల సంఖ్య పెరుగుతోంది. ఆయా కేసుల్లో నిర్మాణదారులకు, యజమానులకు తక్షణమే సాంత్వన లభించేందుకు, త్వరితగతిన వ్యాజ్యాల పరిష్కారానికి కూడా ట్రెబ్యునల్ అవసరమని ప్రభుత్వం గుర్తించింది. పైగా హైకోర్టుపై భారాన్ని తగ్గించేందుకు ట్రెబ్యునల్ ఏర్పాటు చేయడం ఉత్తమమన్న న్యాయ నిపుణుల సూచనను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటోంది. ఒకవేళ ట్రెబ్యునల్ తీర్పుపై అభ్యంతరాలున్న పక్షంలో హైకోర్టుకు వెళ్లేందుకు అవకాశం కల్పించాలని నిర్ణయించింది.

**సభ్యులుగా వివిధ రంగాల నిపుణులు**

రెవెన్యూ, నీటిపారుదల, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించిన అధికారాలను హైడ్రాకు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాల్టాచట్టం నుంచి కొన్ని అధికారాలను సైతం దీనికి దఖలు పరుస్తారని తెలుస్తోంది. ఇక ట్రెబ్యునల్ ఛైర్మన్‌గా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తిని నియమించాలనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. వివిధ రంగాలకు చెందిన ముగ్గురు నిపుణులు సభ్యులుగా ఉంటారని, అవసరమైతే మరో ఇద్దరికి అవకాశమిస్తారని తెలుస్తోంది. ఆర్డినెన్స్‌లో ట్రెబ్యునల్ అంశాన్ని ప్రస్తావించేందుకున్న అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. తెలంగాణ రెరా, దేవాదాయ శాఖల ట్రెబ్యునళ్ల మాదిరిగానే హైడ్రాకు సైతం ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు.

## గత ప్రభుత్వంలో స్కాములు తప్ప అభివృద్ధి లేదు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

## ప్రతినెలా ఆస్తిపన్ను!

చెత్త సేకరణ రుసుము నియంత్రణ..

సీఎం ఆదేశాలతో అధికారుల కసరత్తు

**హైదరాబాద్:** ప్రభుత్వ సేవలకు ప్రజలు చెల్లిస్తున్న రుసుములు, పన్నులను సరళీకృతం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. వారిపై ఆర్థిక భారం పడకుండా, స్థానిక సంస్థలు, ఇతర శాఖల ఆదాయాన్ని పెంచే మార్గాల అన్వేషణకు నడుంబిగించింది. దీని సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను తాజాగా జరిగిన ఓ సమావేశంలో రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ నేపథ్యం లో పురపాలక, ఇతర ప్రభుత్వ శాఖలు కసరత్తు ప్రారంభించాయి. విద్యుత్తు ఛార్జీలు, నల్లా బిల్లుల మాదిరే ఆస్తిపన్నును కూడా నెలవారీ వసూలు చేయడం, పన్ను విలువను వాస్తవీకరణ చేయడమే ముఖ్యోద్దేశమని అధికారులు చెబుతున్నారు.

**నిబంధనను సవరించి..**

హైదరాబాద్ నగరంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఆరు నెలలకోసారి ప్రభుత్వం ఆస్తిపన్ను విధిస్తుండగా.. ఏడాదికోసారి చెల్లిస్తున్నారు. పురపాలకశాఖ, జీహెచ్ఎంసీ చట్టంలోని ఆ నిబంధనను సవరించి నెలకోసారి ఆస్తిపన్ను విధించాలనే ఆలోచన అధికారవర్గాల్లో ఉంది. రోజువారీ చేపట్టే ఇంటింటి చెత్త సేకరణ రుసుము కొన్ని కాలనీల్లో రూ.50 ఉండగా, మరికొన్ని చోట్ల రూ.100 నుంచి రూ.150 వరకు ఉంది. అయినా నిత్యం చెత్త సేకరణ జరగట్లేదనే ఫిర్యాదులు ఉన్నాయి. చెత్త సేకరణను మెరుగుపరచడం, రుసుమును నియంత్రించడంపై అధికారులు దృష్టి పెట్టనున్నారు. జీహెచ్ఎంసీకి పలు విభాగాలనుంచి ఆదాయం వస్తుంటుంది. వాటిని నిర్ధారించడంలో లోపాల కారణంగా బల్దియా ఏటా రూ.కోట్లు నష్టపోతోంది. నిర్మాణాలకు రూ.1,200లోపు ఆస్తిపన్ను




ఉంటే.. రూ.101 మాత్రమే చెల్లిస్తే చాలంటూ గత సర్కారు తీసుకున్న నిర్ణయం క్షేత్రస్థాయిలో దుర్వినియోగమవుతోంది. లోపాలను చక్కదిద్ది ఆదాయాన్ని పెంచుకోవాలని తాజాగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని సీఎం ఆదేశించారు. జలమండలి తాగునీటికి ప్రతినెలా బిల్లు వసూలు చేస్తోంది. నెలకు 20 వేల లీటర్ల తాగునీటిని ఉపయోగించుకునే ఇళ్లకు ఉచిత నీటి పథకాన్ని అమలు చేస్తోంది. విద్యుత్తుశాఖ కరెంటు బిల్లును నెలవారీ వసూలు చేస్తోంది. నెలకు 200 యూనిట్లలోపు వినియోగించుకుంటున్న ఇళ్లకు ఉచిత విద్యుత్తు పథకం అమలవుతోంది. పైపులైను ద్వారా వంట గ్యాస్ సరఫరా చేస్తే.. దాన్ని నెలవారీగా వసూలు చేయొచ్చు. యూపీఐ ద్వారా రుసుముల చెల్లింపు విధానాలను మరింత సరళీకరించడంతోపాటు అన్ని చెల్లింపులూ ఒకే వేదిక ద్వారా జరిగేలా సదుపాయాలను అందుబాటులోకి తేవాలని అధికార యంత్రాంగానికి సీఎం సూచించారు.

**బహుమతులు.. ప్రోత్సాహకాలు**

"గడువులోపు కరెంటు బిల్లు చెల్లించకుంటే అధికారులు సరఫరాను ఆపేస్తారు. ఆస్తిపన్ను, నీటి రుసుముకు – మిగతా 2వ పేజీలో

## చేతకాని సీఎం వల్లే దౌర్భాగ్యం

- గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే ఇంటిపై దాడులా?: కేటీఆర్
- ఫిరాయింపులపై కోర్టు తీర్పు వచ్చిన రోజే అరికెపూడికి పీఏసీ పదవి ఎలా ఇచ్చారు?
- అరికెపూడి ఏ పార్టీలో ఉన్నారో స్పష్టం చేయాలని డిమాండ్



**గచ్చిబౌలి (హైదరాబాద్):** చేతకాని ముఖ్యమంత్రి ఉండటం వల్ల రాష్ట్రానికి దౌర్భాగ్యం దాపురించిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు మండిపడ్డారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఒక ఎమ్మెల్యే ఇంటిపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యేపై సీఎం రేవంతే గూండాలను దాడికి పురిగొల్పారని ఆరోపించారు. శనివారం హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులను బేఖాతరు చేస్తూ, రాజ్యాంగ విలువలకు, అసెంబ్లీ సాంప్రదాయాలు, పార్లమెంటరీ పద్ధతులకు తిలోదకాలు ఇస్తూ.. ఫిరాయింపులపై కోర్టు తీర్పు వచ్చిన రోజే స్పీకర్ కార్యాలయం అరికెపూడి గాంధీని పీఏసీ ఛైర్మన్‌గా నియమించడం ఏమిటి? ఇది సాంప్రదాయాలకు విరుద్ధం కాదా?

కోర్టు తీర్పుతో ఫిరాయింపు ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దయ్యే పరిస్థితి ఉండటంతోనే ఇలా చేస్తున్నారు. అసలు ఎమ్మెల్యే గాంధీ ఏ పార్టీలో ఉన్నారో స్పష్టం చేయాలి. కాంగ్రెస్ విధానాలు నచ్చి ఆ పార్టీలో చేరుతున్నానని ప్రకటించిన అరికెపూడి గాంధీ.. పీఏసీ ఛైర్మన్‌గా నియామకం కాగానే బీఆర్ఎస్‌లోనే ఉన్నానని చెప్పడం ఎంతవరకు సమంజసం? ఈ తీరును ప్రశ్నిస్తూ.. ఏ పార్టీలో ఉన్నావని మా వాళ్లు ప్రశ్నించడం తప్పా?"అని ప్రశ్నించారు.

**ఇలాంటి గూండాగిరీ ఎన్నడూ లేదు**

"ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటికి గాంధీ భారీగా గూండాలను వెంటేసుకుని.. డీసీపీ, అదనపు డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, పోలీసుల ఎస్కార్టులో భారీ కాన్వాయ్‌గా రావడం.. గేటెడ్ కమ్యూనిటీలో – 2వ పేజీలో

## 'విద్యుత్'కు రోల్‌మోడల్‌గా రాష్ట్రం

- 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన లక్ష్యంగా చర్యలు
- వ్యవసాయ మోటార్లకు సోలార్ పంపుసెట్ల ఏర్పాటు
- పైలట్ ప్రాజెక్టుగా నందిమేడారం గ్రామం
- పెద్దపల్లి జిల్లా పర్యటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**పెద్దపల్లి:** విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ విషయంలో తెలంగాణను దేశంలోనే రోల్‌మోడల్‌గా నిలుపుతామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. 2030 నాటికి ఉండే డిమాండ్‌ను అంచనా వేస్తూ అందుకు అనుగుణంగా గ్రీన్ పవర్, సోలార్ పవర్, ఫ్లోటింగ్ సోలార్, పంప్డ్ స్టోరేజీ తదితర రంగాల్లో దాదాపు 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శనివారం పెద్దపల్లి జిల్లా ధర్మారం, పెద్దపల్లిలో ఐటీ శాఖమంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి భట్టి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభల్లో భట్టి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా పైలట్ ప్రాజెక్టు కింద 30 గ్రామాలను ఎంపిక చేసి, అక్కడ వ్యవసాయ మోటార్లకు పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ ఖర్చుతో



సోలార్ పంపుసెట్లను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. తద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును రైతులు వ్యవసాయ రంగానికి ఉపయోగించుకోవడంతో పాటు మిగిలిన విద్యుత్తును గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా ఆదాయం సమకూర్చుకోవచ్చని చెప్పారు.

# చేతకాని సీఎం వల్లే దౌర్భాగ్యం

(మొదటి పేజీ తరువాయి)

దౌర్జన్యం చేయడం ఏమిటి? పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి ఘటనలు ఒక్కటైనా చోటు చేసుకున్నాయా?.."అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎమ్మెల్యే దాడికి గూండాలను ఉసిగొల్పిన దౌర్భాగ్యపు, చరిత్ర హీనమైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. హైదరాబాద్‌లో ఉన్నవారంతా తమ వాళ్లేనని.. గత పదేళ్లలో ఒక్క ప్రాంతీయ విద్వేష ఘటన జరగలేదని గుర్తు చేశారు.

**నీలాంటోళ్లను చాలామందిని చూశాం**

రాష్ట్రంలో నెలలో 28 హత్యలు జరిగినట్టు పత్రికల్లో వచ్చిందని.. రాష్ట్రానికి ఏమయిందనే ఆందోళన వ్యక్తమవుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో హోంమంత్రి ఎవరో తెలియదని, సీఎం 22 సార్లు ఢిల్లీకి వెళ్లినా చేసిందేమీ లేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డిని ఉద్దేశిస్తూ.. "చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి వంటి చాలా మంది పెద్ద నాయకులను చూశాం. వారి కంటే చాలా చిన్నోడివి. నీలాంటి బుల్లబ్బాయ్, చిట్టి నాయుళ్లను చాలా మందిని చూశాం.."అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**త్వరలో 'పాలమూరు' సందర్శన**

**నాగర్‌కర్నూల్:** మేడిగడ్డ తరహాలో త్వరలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును బీఆర్ఎస్ బృందం సందర్శిస్తుందని కేటీఆర్ తెలిపారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందినే నేపథ్యంలో.. కేటీఆర్ శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం ఆవంచలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. తర్వాత మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి స్వగ్రామం నేరళ్లపల్లిలో మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు 90 శాతం పూర్తయిందని, ఇంకా పది శాతం పనులే మిగిలి ఉన్నాయని కేటీఆర్ చెప్పారు. రూ.5 వేల ఖర్చుతో ప్రాజెక్ట్ తుదిదశకు చేరుకుంటుందని.. కానీ సీఎం రేవంత్ తొమ్మిది నెలలుగా పాలమూరు ప్రాజెక్టును పట్టించుకోవడం లేదన్నారు.

# స్కిల్స్ సెంటర్ ఏర్పాటు చేస్తాం

## ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



**మంథని:** పెద్దపల్లి జిల్లా మంథని ప్రాంతంలో త్వరలో స్కిల్స్ సెంటర్‌ను స్థాపించి విద్యార్థులకు వివిధ రంగాల్లో అవసరమైన శిక్షణ అందిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. శనివారం ఆయన పట్టణంలో సెంటెలియన్ నెట్‌వర్క్ సాఫ్ట్‌వేర్ కంపెనీ బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారత్, అమెరికా, ఆస్ట్రేలియాతోపాటు మరో ఆరు దేశాల్లో వెయ్యి మంది ఉద్యోగులతో నడిచే ఈ సాఫ్ట్‌వేర్ కంపెనీ డైరెక్టర్లు రాధాకిశోర్, వెంకట్ తనకు మంచి మిత్రులన్నారు. మంత్రిగా తాను ప్రమాణ స్వీకా రం చేసిన సందర్భంగా వారు అభినందించడానికి వచ్చారని, ఆ సమయంలో ఈ ప్రాంతానికి ఉపయోగపడేలా కంపెనీ బ్రాంచ్‌ను మంథనిలో ఏర్పాటు చేయాలని, అప్పుడే తనకు నిజమైన గౌరవం దక్కుతుందని సూచించానన్నారు. ఇక్కడ బ్రాంచ్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని మంత్రి చెప్పారు. ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యాలయం ఇతర కంపెనీలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యాల యానికి అవసరమైన సౌకర్యాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్ రాధాకిశోర్, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమ, వైస్ చైర్మన్ సీపతి బానయ్య, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రతినెలా ఆస్తిపన్ను!

(మొదటి పేజీ తరువాయి)

కూడా నిర్ణీత గడువు ఉండాలి. ప్రభుత్వ సేవలు ఒకదాంతో ఒకటి ముడిపడి ఉండాలి. క్రమంతప్పకుండా పన్నులు, రుసుములు చెల్లించేవారిని ప్రోత్సహించాలి. బహుమతులు లేదా ఆర్థిక సంవత్సరం చివరి నెలలో రాయితీ వంటి ప్రోత్సాహకాలు ఇవ్వండి" అని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# నంబరు ప్లేటు లేకపోవడంపై మోసం కేసా?..

## తెలంగాణ హైకోర్టు ఆశ్చర్యం

**హైదరాబాద్:** వాహనానికి నంబరు ప్లేటు లేకుండా నడుపుతుంటే పోలీసులు మోసం కేసు నమోదు చేయడంపై హైకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అంతేగాకుండా వాహనాలకు పర్మిట్ల జారీ విధానానికి సంబంధించిన సెక్షన్ కింద కేసు నమోదు చేయడాన్ని తప్పుబట్టింది. నంబరు ప్లేటు లేకుండా వాహనం నడుపుతున్న వ్యక్తిపై ఐపీసీ సెక్షన్ 420, మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 80(ఏ) కింద నమోదు చేసిన కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నంబరు ప్లేటు లేకుండా వాహనం నడుపుతున్నారన్న కారణంగా చార్మినార్ పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఆర్.వసుంధరాచారి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.సుజన విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు న్యాయవాది ఆకాశ్ బాగ్లేకర్ వాదనలు వినిపిస్తూ పోలీసులు తనిఖీ సమయంలో నంబరు ప్లేటు లేదన్న కారణంగా వాహనాన్ని సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి ఐపీసీ సెక్షన్ 420, సెక్షన్ 80(ఏ) కింద కేసు నమోదు చేశారన్నారు. ఈ అభియోగాల కింద పిటిషనర్ నేరానికి పాల్పడలేదన్నారు. ఆ వాదనలతో న్యాయమూర్తి ఏకీభవిస్తూ ఇది మోసం పరిధిలోకి రాదని తేల్చి చెప్పారు. వాహనాల పర్మిట్ల జారీకి సంబంధించిన సెక్షన్‌పై పెట్టిన కేసు చెల్లదంటూ.. ఆ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఎమ్మెల్యే గాంధీపై హత్యాయత్నం కేసు

**హైదరాబాద్:** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మీద హత్యాయత్నం కేసు నమోదైంది.హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో ఎమ్మెల్యే గాంధీతో పాటు ఆయన కుమారుడు సోదరుడి మీద గచ్చిబౌలి పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. కౌశిక్‌రెడ్డి ఇంటి మీద దాడి చేసిన ఘటనపై ఎస్ఐ మహేష్ ఇచ్చిన ఫిర్యాదుతో రెండు రోజుల క్రితమే ఒక కేసు నమోదవగా ఆ కేసులో గాంధీ ఇప్పటికే బెయిల్ తీసుకున్నారు. తాజాగా కౌశిక్ రెడ్డి ఫిర్యాదుతో హత్యాయత్నం కేసు పెట్టారు.కాగా, పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, గాంధీలు సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకున్నారు. ఇవి కాస్తా హద్దు మీరి కౌశిక్‌రెడ్డి ఇంటి మీద గాంధీ దాడి చేసే దాకా వెళ్లింది. ఈ దాడిపై బీఆర్ఎస్ నేతలు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ముందు నిరసన తెలిపారు. ఈ నిరసన ఉద్రిక్తంగా మారడంతో హరీశ్‌రావు సహా ముఖ్యనేతలను పోలీసులు అరెస్టు చేసి తర్వాత విడిచిపెట్టారు.

# పదేళ్లు అధికారంలో ఉంటాం: సీఎం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల పక్షాన మాట్లాడేవారి కంటే విషం చిమ్మేవారు ఎక్కువైపోయారని వ్యాఖ్యానించారు. అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండి దేశాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**మజ్లిస్ కలసి రావడం ఆనందంగా ఉంది**

ప్రభుత్వాన్ని నడిపించడంలో కొన్ని తప్పిదాలు జరగవచ్చని, వాటిని ఎత్తి చూపేందుకు బలమైన ప్రతిపక్షం అవసరమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని, తర్వాత అభివృద్ధి, సంక్షేమంలో




అంతా కలిసి రావాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ రాజకీయంగా విభేదించినా.. తర్వాత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కలసి రావడం అనందంగా ఉందని చెప్పారు. మూసీ నది అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో కొందరు పేదలు నివాసాలు కోల్పోయే అవకాశం ఉందని, వారికి ప్రభుత్వపరంగా డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని రేవంత్ ప్రకటించారు. అన్ని మతాలు చెప్పింది ఒక్కటేనని, అందరం కలసిమెలసి శాంతియుతంగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని రేవంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, టెమ్రిస్ వైస్‌చైర్మన్ ఫహీమ్ ఖుర్షీ, ఇస్లామిక్ స్కాలర్స్ పాల్గొన్నారు.

# 20 నుంచి 'ప్రవాసీ ప్రజావాణి': పొన్నం

**హైదరాబాద్:** గల్ఫ్ బాధితుల సమస్యలు తెలుసుకుని సత్వరం పరిష్కరించడానికి ప్రజాభవన్‌లో ఈ నెల 20వ తేదీ నుంచి ప్రత్యేకంగా 'ప్రవాసీ ప్రజావాణి'ని నిర్వహిం చనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రతి మంగళ, శుక్రవారం జరిగే 'ప్రజావాణి'లో భాగంగా ఇది కొనసాగుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ప్రజాభవన్‌లో గల్ఫ్ కార్మికులు అధికంగా ఉండే నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనాయకులతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై అధ్యయనానికి సలహా కమిటీ ఏర్పాటుచేయాలని, 2023 డిసెంబరు 7 నుంచి గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయాలని ప్రతిపాదించారు. సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు డా.సంజయ్, భూపతిరెడ్డి, నాగరాజు, మేడిపల్లి సత్యం, శ్రీహరి, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ అనిల్, పీసీసీ ఎన్నారై సెల్ ఛైర్మన్ వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టి శాంతిభద్రత లకు విఘాతం కలిగించేందుకు ప్రతిపక్షం కుట్ర



పన్నుతోందని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు ఆంధ్రా ప్రాంతం వారిని రెచ్చగొట్టేలా ఉన్నాయని విమర్శించారు. శనివారం గాంధీభవన్‌లో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అరికెపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి ఇద్దరూ చేసింది తప్పేనని, భౌతికదాడులు మంచివి కావన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయాలని ప్రయత్నిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

# వరద బాధితులను ఆదుకుంటాం

## ఇళ్లు కోల్పోయిన వారికి నెలాఖరులోగా మంజూరు: మంత్రి పొంగులేటి

**కూసుమంచి/తిరుమలాయపాలెం/నేలకొండపల్లి:** గతనెల 31 నుంచి ఈనెల 6 వరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షా లు, వరదలతో రూ. 10,300 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా లోని కూసుమంచి, తిరుమలాయపాలెం, నేల కొండపల్లి మండలాల్లో శనివారం మంత్రి పర్యటిం చారు. పాలేరు ఎడమ కాల్వ గండి మరమ్మతులను త్వరగా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాల ని అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, గంటల వ్యవధిలో 37 నుంచి 38 సెం.మీ. మేర వర్షం కురవడంతో అన్ని విభాగాల్లో నష్టం ఎదు రైందని చెప్పారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా, సీఎం వినతితో కేంద్ర బృందాలు పర్యటించాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి వరద సాయం కోసం విన్నవించడమే కాక ప్రజలను ఆదుకునే దిశగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. కేంద్రం నుంచి సాయం అందినా, అందకున్నా వరద బాధితులను



ఆదుకుంటామని తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేల పరిహారం త్వరలో అందిస్తామని, పూర్తిగా ఇళ్లు నష్టపోయిన ప్రజలకు నెలాఖరులోగా ఇందిరమ్మ పథకం ద్వారా రూ.5 లక్షలు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్రంలోని ఎనిమిది పోలీసు బెటాలియన్ల నుంచి 100 మంది సిబ్బందిని ఎంపిక చేసి వరద సహాయక చర్యలపై శిక్షణ ఇప్పించి కావాల్సిన పరికరాలు సమకూరుస్తామని తెలిపారు. వచ్చేవారం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వాన కలిసి విపత్తు సాయం కోసం ప్రతిపాదనలు అందిస్తామని వెల్లడించారు.

# 'కరకగూడెం' ఎన్‌కౌంటర్ బూటకం

## పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

**అశ్వాపురం, మణుగూరు పట్టణం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రఘునాథపాలెం వద్ద ఈ నెల 5న జరిగిన ఎన్‌కౌంటర్ ఘటనపై నిజనిర్ధారణకు బయల్దేరిన తెలంగాణ రాష్ట్ర పౌర హక్కుల సంఘం నాయకులు 16 మందిని అశ్వాపురం, మణుగూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం ఉదయం 8 గంటల సమయంలో వారందరినీ వివిధ ప్రాంతాల్లో అరెస్టు చేసి అశ్వాపురం పోలీసుస్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఓ ప్రైవేట్ పాఠశాల బస్సులో ఖమ్మం తీసుకె ళ్లారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు ఫోన్‌లో మాట్లాడారు. తమ నిర్బంధంతో కరకగూడెం మండలంలో జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమని తేటతెల్లమవుతోందని పేర్కొన్నారు. పోలీసులు, రాష్ట్రప్రభుత్వం తప్పు చేయని పక్షంలో నిజనిర్ధారణకు వెళుతున్న తమను నిర్బంధించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. 50 ఏళ్లుగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో తాము అనేక అంశాలపై నిజనిర్ధారణలు చేశామని, ఎక్కడా తమను అడ్డుకోలేదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన ప్రజాస్వామ్య పరిపాలన, పౌరహక్కుల పునరుద్ధరణ వంటి నినాదాలకు ఇది పూర్తి విరుద్ధమన్నారు. గత ప్రభుత్వం పోలీసులతో రాజ్యాన్ని నడిపినట్లే కాంగ్రెస్ సర్కారు సైతం హింసామార్గంలో పయనిస్తోందని విమర్శించారు. ఖమ్మంలో జరిగిన విలేకరుల సమావేశంలోనూ ఇవే విషయాలను పునరుద్ఘాటించారు.

# పంటల బీమా విధివిధానాల రూపకల్పన

## కేంద్ర నిర్ణయంతో ఆయిల్‌పామ్ రైతుకు ఊరట: మంత్రి తుమ్మల

**హైదరాబాద్:** రాష్ట్రంలో పంటల బీమా పథకానికి విధివిధానాలు రూపొందించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. 20న రాష్ట్ర మంత్రి మండలి సమావేశం నేపథ్యంలో శనివారం ఆయన సచివాలయంలో పంటల బీమాపై సమీక్ష నిర్వహించారు. ఈ పథకం అమలుకు తీసుకోవాల్సిన చర్యలు, రైతుల ప్రయోజనాలకు అనుకూల విధానాలపై చర్చించారు. పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 5.5 శాతం నుంచి 27.5 శాతానికి పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై తుమ్మల హర్షం వ్యక్తంచేశారు. తమ వినతిపై స్పందించి సానుకూలంగా నిర్ణయం తీసుకొన్నారని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దిగుమతి సుంకాలు విధించడంతో రాష్ట్రంలోని 9,366 మంది ఆయిల్‌పామ్ రైతులు ప్రయోజనం పొందుతారని, గెలల ధరల పెరుగుదలతో కొత్తవారు ఈ పంట వైపు మొగ్గు చూపుతారని పేర్కొన్నారు. సమీక్షలో వ్యవసాయ



కార్యదర్శి రఘునందన్‌రావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**వ్యవసాయ సలహాదారుగా పోచారం బాధ్యతలు**

రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి శనివారం హైదరాబాద్‌లోని ఉద్యానశాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, పలువురు ఎమ్మెల్యేలు, నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

# రెచ్చగొడితే.. నాలుక కోస్తాం: జగ్గారెడ్డి



**హైదరాబాద్:** కాంగ్రెస్ కార్యకర్తల్ని ఎందుకు రెచ్చగొడుతు న్నారు? రేవంత్‌రెడ్డిని తిడితే మా కార్యకర్తలు వాళ్ల నాలుకలు కోస్తారంటూ ఆ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్‌ను చెడ్డగొట్టాలని బీఆర్ఎస్ నేతలు చూస్తున్నారంటూ మండిపడ్డారు. "రేవంత్‌ను ఎవరైనా పనికిమాలిన వాడు అంటే సహించేది లేదు. సీఎంపై కేసీఆర్, కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుకు కోస్తాం. బీఆర్ఎస్ నేతలు.. హైదరాబాద్ ప్రజల మూడ్‌ను ఖరాబ్ చేశారు. గాంధీ, కౌశిక్ రెడ్డి వ్యవహారం బీఆర్ఎస్ పార్టీ అం తర్గత వ్యవహారం. వినాయక నిమజ్జనం కోసం కష్టపడుతుంటే.. బీఆర్ఎస్ అనవసర పంచాయతీలు చేస్తున్నారు. వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని డిస్టబ్ చేయాలని బీఆర్ఎస్ ప్రయత్ని స్తోంది" అంటూ జగ్గారెడ్డి ధ్వజమెత్తారు. "పార్టీ మారిన ఎమ్మెల్యే లకు కండువాలు కప్పే సాంప్రదాయం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో లేదు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కొత్త సాంప్రదాయాని కేసీఆర్ తెరలేపాడు. 2014-18 వరకు కాంగ్రెస్ ఎంపీలు 4, ఎమ్మెల్యేలు 25, ఎమ్మెల్సీ 18 మందిని బీఆర్ఎస్‌లో చేర్చుకున్నప్పుడు బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడలేదు?. పార్టీ మారిన వారికి మంత్రి పదవి ఇచ్చింది కేసీఆర్ కాదా.. పార్టీ ఫిరాయింపులకు ఆధ్యుడు కేసీఆర్ కాదా.. శాసన పక్షాన్ని విలీనం చేసుకునే కుట్రకు కేసీఆర్ కారణం. కేటీఆర్ చరిత్ర తెలుసుకో.. కేసీఆర్ సీఎం అయిన రోజే రాజకీయాలలో విలువలు నశించాయి. బీజేపీ డైరెక్షన్‌లో కేసీఆర్.. కాంగ్రెస్‌కు వెన్నుపోటు పొడిచారు" అంటూ జగ్గారెడ్డి మండిపడ్డారు.

# మాజీ సీఎస్ సోమేష్‌కుమార్‌కు సీఐడీ నోటీసులు



**హైదరాబాద్:** వాణిజ్య పన్నుల శాఖ కుంభకోణంలో దర్యాప్తును సీఐడి ముమ్మరం చేసింది. రూ.1400 కోట్ల స్కామ్ జరిగినట్లు సీఐడీ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్‌కు తెలంగాణ సీఐడి పోలీసులు నోటీసులు జారీ చేశారు. వస్తువులు సరఫరా చేయక పోయిన చేసినట్లు, బోగస్ ఇన్వాయిస్ లు సృష్టించారని గుర్తించారు. ఫేక్ ఇన్వాయిస్‌లను సృష్టించి ఐటీసీని క్లెయిమ్ చేసినట్లు వాణిజ్య పన్నుల శాఖ గుర్తించింది. వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్‌తో పాటు మరో ముగ్గురు అధికారులకు నోటీసులు ఇచ్చిన సీఐడీ.. త్వరలోనే అధికారు లను విచారించి స్టేట్‌మెంట్‌ను నమోదు చేయనుంది. తెలం గాణలో జీఎస్టీ (ఇంటిగ్రేటెడ్ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్) ఎగవేత ద్వారా భారీ మోసం జరిగినట్లు తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్ విభాగం పేర్కొంది. ఈ వ్యవహారంపై నమోదైన కేసులో తెలంగాణ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ పేరును ఏ-5గా పోలీసులు చేర్చారు. ఇదే కేసులో ఏ-1గా తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ ఎస్వీ కాశీ విశ్వేశ్వరరావు, ఏ-2గా ఉప కమిషనర్ ఎ.శివరామ్ ప్రసాద్, ఏ-3గా హైదరాబాద్ ఐఐటీ ప్రొఫెసర్ శోభన్ బాబు, ఏ-4గా ప్లియంటో టెక్నాలజీస్ కంపెనీలు ఉన్నాయి.

# డిస్కంల నష్టాలు రూ.57,448 కోట్లు

**హైదరాబాద్:** రాష్ట్రానికి విద్యుత్ సరఫరాకు చేస్తున్న వ్యయంతో పోలిస్తే వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్న బిల్లులు, సబ్సిడీల రూపంలో వచ్చే ఆదాయం తక్కువగా ఉండటంతో.. విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కం) నష్టాలు ఏటేటా పేరుకుపోతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి రాష్ట్రంలోని రెండు డిస్కంల నష్టాలు కలిపి మొత్తం రూ.57,448 కోట్లకు ఎగబాకాయి. అందులో రూ.39,692 కోట్ల నష్టాలు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్)వే కాగా, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్పీడీసీఎల్) నష్టాలు రూ.17,756 కోట్లు ఉన్నాయి.

# రాజ్యాధికారమే లక్ష్యంగా సాగుదాం: ఎంపీ వద్దిరాజు

హైదరాబాద్, అక్టోబర్ 14(వాయిస్ టుడే): రాజ్యాధికారమే లక్ష్యంగా, ధ్యేయంగా ముందుకు సాగుదామని మున్నూరుకాపులు, బీసీలకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. బీసీలు అన్ని రంగాలలో బాగా వెనుకబడి పోయారని,గత ప్రభుత్వంతో పోల్చితే ఈసారి అసెంబ్లీలో ప్రాతినిథ్యం తగ్గిందని ఆవేదన వ్యక్తంచేశారు."ట్రస్ట్ ఆఫ్ పటేల్స్ (టాప్)"ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్ శివార్లలోని నాగారం ల్యాండ్ మార్క్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో, తర్వాత తెలంగాణలో మున్నూరుకాపు మంత్రి లేని సందర్భాన్ని మనమిప్పుడు చూస్తున్నామన్నారు. త్వరలో జరుగుతుందని భావిస్తున్న మంత్రివర్గ విస్తరణలో మున్నూరుకాపుకు ఇతర బీసీలకు స్థానం లభించాలని కోరుకుంటున్నానన్నారు. ట్రస్ట్ ఆఫ్ పటేల్స్ ఆవిర్భావం శుభ పరిణామమని, దీన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నానన్నారు. ఈ ట్రస్ట్, దీనికి ముందు ప్రారంభించ బడిన పటేల్స్ ఎంటర్ ప్రెన్యూర్స్ నెట్ వర్క్,మున్నూరుకాపు సంఘం మరింత సమన్వయంతో ముందుకు సాగుతూ బలోపేతం కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.ఈ టాప్ దేశవిదేశాలలో వివిధ రంగాలలో ఉన్నతంగా ఎదిగిన మన వారి నుంచి నిధులు సేకరించి సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఎంపీ వద్దిరాజు సలహానిచ్చారు.మనం విద్యా ,ఉద్యోగ రంగాలలో రాణించగలిగినా, వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక, రాజకీయ రంగాలలో వెనుకబడి పోయామని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.ఆ యా రంగాలలో మనం అభివృద్ధి చెందేందుకు ఆత్మస్థైర్యం,ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని హితవు పలికారు.మహిళల రిజర్వేషన్స్ బిల్లు అమలు కావాలంటే కులగణన తప్పక





చేయాల్సిందేనని,వచ్చే ఎన్నికలలో వారి ప్రాతినిథ్యం పెరగడం తథ్యమన్నారు. తన ఎంపీ నిధుల నుంచి జగిత్యాల జిల్లాకు చెందిన మిచ్చులి ట్రస్ట్,ఈ ట్రస్ట్ ఆఫ్ పటేల్స్ కు ఒక్కొకటి చొప్పున రెండు అంబులెన్స్ వాహనాలను త్వరలో అందజేస్తానని ఎంపీ వద్దిరాజు హామీనిచ్చారు.అలాగే,భక్తుల కోసం వేములవాడ బస్టాండ్ నుంచి ఆలయం వరకు బస్సు సౌకర్యం కల్పిస్తానని చెప్పారు.ఈ సమావేశానికి మున్నూరు కాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కోర్ కమిటీ సభ్యులు రౌతు కనకయ్య అధ్యక్షత వహించగా వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సీ.విఠల్, మున్నూరు కాపు ప్రముఖులు డాక్టర్ జే.ఎన్.వెంకట్,మరికల్ పోత సుధీర్ కుమార్, సత్తు మల్లేష్,ఎర్రా నాగేందర్,మీసాల చంద్రయ్య, ఊసా రఘు, లవంగాల అనిల్,పడాల భిక్షపతి,తెల్లా శ్రీధర్, తాడెం రమేష్, తోట వెంకటప్రసాద్,తెల్లా మురళీధర్, నేతి మంగమ్మ, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,గాలి శ్రీనివాస్ తదితరులకు జ్ఞాపికలు ప్రదానం చేసి గౌరవించారు.



## వినాయక మండపాల సందర్శనలు మహా అన్నదాన తీర్థ ప్రసాద వితరణలు

### జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

ఎల్బీనగర్ అక్టోబర్ 14(వాయిస్ టుడే )గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్లో వివిధ కాలనీలల్లో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి వినాయక మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రతి వినాయక మండపం వద్ద భక్తులు జాతర లాగా అన్నదాన తీర్థ ప్రసాదాలు స్వీకరించారారు, ఈ సందర్భంగా కొప్పుల నరసింహారెడ్డి మాట్లాడుతూ విగ్నేశ్వరుని కృప వలన మంచి ఐక్యత చాటుకొని ప్రజలు ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. వినాయక మండపాలను సందర్శించి అనంతరం వివిధ కాలనీలు అయినటువంటి కాస్మోపాలిటన్ కాలనీ. భవాని నగర్. వీకర్ సెక్షన్ కాలనీ. మన్సూరాబాద్ ఓల్డ్ విలేజ్. శ్రీరామ్ నగర్ కాలనీ.రాజప్ప కాలనీ ఆకాష్ నగర్ శ్రీ సరస్వతి నగర్. శ్రీరామ హిల్స్ కాలనీ లలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల సంక్షేమ సభ్యులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## పీసీసీ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం.. వేలాది మంది తరలి రండి

### ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి పెద్ద సంఖ్యలో తరలిపోదామని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. నూతన అధ్యక్షుడిగా మహేష్‌కుమార్‌గౌడ్ ఈనెల 15న పదవీ బాధ్యతలు చేపట్టనున్నట్టుగా తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ, చిలుకానగర్, నాచారం 5 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఉప్పల్ భగాయత్‌లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశానికి పార్టీ నియోజకవర్గం ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి విచ్చేసి మాట్లాడారు. మన టీపీసీసీ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి ప్రతి డివిజన్ నుంచి పార్టీ నాయకులు,ముఖ్య కార్యకర్తలు తరలి రావాలని కోరారు. కొత్త అధ్యక్షుడి సలహాలు, సూచనలతో మనమంతా పార్టీ కోసం పని చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను సైతం ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కూడా మన మీదనే ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కంది ఆగిరెడ్డి,బకారం లక్ష్మణ్,బందారం శ్రీకాంత్ గౌడ్,బజార్ జగన్నద్ గౌడ్,ప్రకాష్ రెడ్డి,జి విజయ్ కుమార్,బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి,నూతనకంటి రాజు, మామిడాల రాజిరెడ్డి, ప్రవీణ్ చారి, హేమంత్ గౌడ్, ఎం డి మునీర్, పాషా,మహిళా అధ్యక్షురాలు అమ్రేరేశ్వరీ,ధర్మ రాజు, అస్లాం, ఎండీ జావేద్, రాఘవేంద్ర ప్రసాద్, శివ ఎం,మహేందర్, వి శంకర్,తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గం వివిధ రంగాల్లో అభివృద్ధి చేస్తాం

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

తుర్కయాంజాల్: సెప్టెంబర్14 (వాయిస్ టుడే) శనివారం మునిసిపల్ పరిధిలోని రాగన్నగూడా, మన్నెగూడా, ఇంజాపూర్ గ్రామాల్లో సుమారు 11కోట్ల 96లక్షలకు సంబందించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. నియోజకవర్గాన్ని వివిధ రంగాలలో అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, స్థానిక మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ గౌడ్, పార్టీ ప్రెసిడెంట్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, ఫ్లోర్ లీడర్ కోషిక ఐలయ్య, వివిధ వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు

### జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్ రావు

ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్14 (వాయిస్ టుడే) జనహృదయనేత, పేదల పక్షపాతి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహ రెడ్డికి, మంగళవారం రంగారెడ్డిజిల్లా పార్టీ కార్యాలయంలో ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రంగారెడ్డిజిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్ రావు, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు కల్లెం నర్సింహ రెడ్డి, ఎర్ర మహేందర్, అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, నాయకులు జంగయ్య, ఉప్పు రాజేష్, కొత్తపల్లి యశ్వంత్, బల్లెపు సతీశ్ కుమార్, ముత్యాల శ్రీహరి, ముత్యాల కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## యువత భక్తిశ్రద్ధలతో చవితిని జరుపుకోవాలి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు



ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్14 (వయసు టుడే) మంగళవారం వినాయక నవరాత్రుల సందర్భంగా %ూ%1 ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన మహాగణపతిని దర్శించుకోవడానికి యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసిన ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు, సిఐ సత్యనారాయణ ఎస్సై రామకృష్ణ గణనాధుని పూజా కార్యక్రమం పాల్గొన్నారు. అనంతరం యూత్ అసోసియేషన్ సభ్యులు ఏసీపీని, సిఐ, ఎస్ఐలను శాలువాతో సన్మానించడం జరిగింది. ఏసీపి మాట్లాడుతూ యువత భక్తిశ్రద్ధలతో, ఆనందంగా, సంతోషంగా వినాయక చవితిని జరుపుకోవాలని ఎలాంటి అవాంతర సంఘటనలు జరగకుండా ఊరేగింపు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.ద



## వినాయక్ నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని పూజలు.. మరియు అన్నప్రసాద కార్యక్రమం

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే): రహమత్ నగర్ డివిజన్ వినాయక నగర్లో వినాయక చవితి సందర్భంగా వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..ముఖ్య అతిథులుగా విచ్చేసిన రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి మరియు స్పోర్ట్స్ చైర్మన్ అసదుద్దీన్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వినాయక్ నగర్ యూత్ అసోసియేషన్ సభ్యులు సింగారి శ్రీనివాస్ సింగారి సింగారి యాదగిరి హరీష్ రాజు లింగరాజు సురేందర్ విజయ అరవింద్ భాను అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## పిల్లలలో లీడర్ షిప్ క్వాలిటీస్‌ను విద్యార్థి దశ నుండే నేర్పించాలి

### కేర్ మోడల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆవుల

నల్లకుంటా, సెప్టెంబర్14 (వాయిస్ టుడే): పిల్లలలో లీడర్ షిప్ క్వాలిటీస్ ను విద్యార్థి దశ నుండే నేర్పిస్తే , భవిష్యత్‌లో వారు ఎన్నుకున్న రంగాలలో రాణిస్తారని కేర్ మోడల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆవుల పద్మ అన్నారు. తిలక్ నగర్ లోని కేర్ మోడల్ హై స్కూల్ లో ఇన్వెస్టిట్యూర్ సెరిమోనీ ని నిర్వహించారు. క్రమశిక్షణ , ఏదైనా సమస్య వస్తే ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై పిల్లలకు సెమినార్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. పిల్లలకు బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి , గెలుపొందిన వారికి క్యాడర్ పదవిని అప్పగించామని తెలిపారు. చిన్నతం నుండే పిల్లలు స్వతహాగా ఆలోచించి , నిర్ణయాలు తీసుకొనేందుకు , వారిలో ఆత్మస్థైర్యం పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎ. రామచందర్ రావు , ప్రిన్సిపాల్ ఆవుల పద్మ లతోపాటు టీచర్లు శిరీష , మాన్సి జైన్ , నిర్మల, వెన్నెల , ప్రశాంతి , విజయలక్ష్మి పాల్గొన్నారు.

## సింగిల్ విండో వైస్ ఛైర్మన్ను పరామర్శించిన క్యామ మల్లేశ్

ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్14 (వాయిస్ టుడే) మండలంలోని దండుమైలారం సింగిల్ విండో వైస్ ఛైర్మన్ ఈశ్వర్ ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి క్యామ మల్లేశ్ ఆయన్ను పరామర్శించారు. వారి ఆరోగ్యం గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు రాయపోల్ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## రెయిన్ బో విస్టాస్ రాక్ గార్డెన్ గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన ఏసీపీ శ్రీనివాసరావు

కూకట్ పల్లి, సెప్టెంబర్14(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ లోని సైబర్ సిటి మెరినా స్కై వినాయక మండపం పూజ కార్యక్రమంలో పాల్గొన్న కుకట్ పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ ముత్తు, రెయిన్ బో విస్టాస్ రాక్ గార్డెన్ బండి మధుసూదనరెడ్డి తదనంతరం సాంస్కృతిక సంఘం సభ్యులు రోహిత్,శ్రీకాంత్ రెడ్డి, శేఖర్ రెడ్డి ఉదయ్, జీవి.రెడ్డి, ఫణి, సునిత్ కుమార్, ఆహ్మద్, ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నిది గ్రూప్ సంస్థ సహకారంతో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

# నాకింత ఇచ్చుకోండీ.. అధికారులు మీరింత పుచ్చుకోండి

**ఏదైనా ఉంటే నే చూసుకుంటా..**
**అంటున్న ఓ కార్పొరేటర్ భర్త**
**అక్రమ నిర్మాణాలకు 3వ డివిజన్ కార్పొరేషన్ అడ్డా..**
**ప్రభుత్వ ఆదాయానికి గండి.. పట్టించుకోని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు...?**
**కార్పొరేట్ భర్తకు..టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆమ్యామ్యాలు అప్పచెపితే చాలు.. బహుళ అంతస్తులు నిర్మించుకోవచ్చటా..?**

నేనొక కార్పొరేటర్ భర్తను.. నా వార్డుకు ఎవరు రారు.. నాకింత ఇచ్చుకో..బహుళ అంతస్తులు నిర్మించుకో.. నా అనుచరులు వస్తారు.. వారితో మాట్లాడండి.. లేకుంటే మీ నిర్మాణాలు కూల్చివేయిస్తాం అంటూ ఆ కార్పోరేటర్ భర్త అక్రమ నిర్మాణ దారులకు ఉకూమ్ జారీ చేయడం.. అందుకు సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్.. టౌన్ ప్లానింగ్ అధికారి వారికి వత్తాసు పలకడం వచ్చిన డబ్బుల్లో సగం సగం వాటాల్లాగా కరగనాకడం వీరి యొక్క విధటా...పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మూడవ వార్డు అంటేనే.. బంగారు బాతు గుడ్డుతో సమానమటా.. ఇక్కడ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ప్రాంతం..అధికారులకు..సంబంధిత వార్డు కార్పొరేటర్ కు అమ్యామ్యాలు అప్పజెప్పితే నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తులు, రేకుల షెడ్ల నిర్మాణాలు చేపట్టవచ్చు అనడానికి ఇదో నిదర్శనం అని చెప్పవచ్చును. దానికి తోడు ప్రభుత్వ భూములు వాటిని కాజేసేందుకు వెనుకాడని నాయకులు.. అధికారులు.. ఈ ప్రాంతంలో స్మశాన వాటికల మీద ఇల్లు కట్టిన దాఖలాలు.. పైసలిస్తే ప్రభుత్వ భూమి కాదని.. పైసలు ఇవ్వకుంటే ప్రభుత్వ భూమి అని ఇక్కడి నాయకుల దోపిడి దొంగాట..పై " వాయిస్ టుడే జిల్లా ప్రతినిధి" ప్రత్యేక కథనం..

**మేడిపల్లి (వాయిస్ టుడే జిల్లా ప్రతినిధి)**

అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మూడవ డివిజన్ మారింది...అనుమతులు ఉన్నా లెకున్న ముడుపులు ముట్టనిదే నిర్మాణం జరుగదూ...! కాదని ఏదిరిస్తే నిర్మాణాదారులను కొందరూ కాలనీవాసులతో నిర్మాణాలు నిబంధలకు విరుద్ధంగా ఉందని ఫిర్యాదు చేయించి కూల్చివేయిస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారని....



విషయాలను బయటకు చేప్తే ఏమి జరుగుతుందోనని ఎంతో కొంత ముట్టజెప్తున్నామని నిర్మాణాదారులు మీడియా ముందు వాపోతున్నారు...? దీనికి తోడు డివిజన్ వైపు వెళ్లడానికి టౌన్ ప్లానింగ్ అధికారులు... కమిషనర్ చొరవ చూపకపోవడం శోచనీయం. జంకుతున్నట్టు సమాచారం. ఈ డివిజన్లో నిర్మాణం చేపట్టే ప్రతి బిల్డింగ్ దాదాపు జి ప్లస్ ఫోర్ ప్లస్ పెంట్ హౌస్ కేవలం 300 గజాల స్థలంలో నిర్మిస్తున్నారు. బిల్డింగ్ నిర్మాణదారులు తమ ఇష్టారాజ్యంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతూ అటు అధికారులకు ఇటు కార్పోరేటర్ భర్తకు ఆమ్యామ్యాలు అప్ప చెబుతున్న సంగతి విధితమే.

అక్రమ కట్టడాలను అడ్డుకోవాల్సిన అధికారులె అక్రమార్కులకు రక్షకులై కాపాడుతుండటం ఏమిటని స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణదారులకు రక్షణ కవచంలా నిలబడి అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నది స్థానిక కార్పొరేటర్ భర్త అని కాలనీవాసులు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు ఈ డివిజన్ పై దృష్టిపెట్టి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**నిబంధనలకు విరుద్ధంగా..భారీ అక్రమ నిర్మాణాలు.**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మూడవ డివిజన్లో భారీగా బహుళ అంతస్థ భవనాలు నిర్మిస్తు న్నారు. కొన్నిచోట్ల కొన్ని బిల్డింగ్లకు అనుమతి ఒకలా నిర్మాణం మరోలా, అలాగే పర్మిషన్లు రెసిడెన్షియల్ కు తీసుకొని కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇవన్నీ విషయాలు కమీషనర్ దృష్టికి తీసుకెళ్తే నేను హెచ్ఎండిఏ నుంచి వచ్చాను.. ఇలాంటివి చాలా చూశాను.. అని అంటూ చాలా సింపుల్ గా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ నోటీసులు ఇస్తున్నాం..ఇంకేం చేస్తామని ఎదురు ప్రశ్నిస్తున్నారు. నోటీసుల పేరుతో కాలం గడుపుతూ ప్రజాప్రతినిధులు చెప్పిందే వేదంగా భావించి ఈ కమిషనర్ అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నట్లు పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. మొదట్లో కమిషనర్ వచ్చినప్పుడు అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం మోపుతానని ప్రగల్బాలు పలికిన కమిషనర్ అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలపై ఓ మొక్కను కూడా తొలగించకపోవడం ఈయన పనితీరు ఎలా ఉందో ప్రజలకు అర్థమవుతున్న విషయం స్పష్టంగా కనబడుతుంది.

**అక్రమార్కులకు మధ్యవర్థిత్వం వహిస్తున్న టెంపర్వరీ వార్డ్ ఆఫీసర్...!!**

అక్రమ నిర్మాణదారులు కార్పోరేటర్ భర్తను కలిసి మాట్లాడితే చాలు దర్జాగా పర్మిషన్ లేకుండా నిర్మాణం చేసుకోవచ్చని,నిర్మాణం జరిగే షెడ్లు,ఇండ్ల వద్దకు( వార్డు ఆఫీసర్) ఔట్ సోర్సింగ్ ఉద్యోగి వెళ్ళి ఎన్ని గజాల షెడ్,ఇల్లు కొలిచి గజానికి ఇంత చోప్పున వారికి ముట్టజెప్పితే చాలు.. చకచక నిర్మాణం చేసుకోవచ్చు.ఎవరైనా అనుమతి లేని నిర్మాణమని ఫిర్యాదు చేస్తే వారికి నోటీస్ ఇచ్చాం...మా పని అయి పోయింది...మీమేమి చేయ్యాలి కట్టుకోనివ్వండని ఉచిత సలహా ఇస్తాడటా.. కమిషనర్..కార్పోరేషన్ కు రావలసిన ఆదాయాన్ని కాపాడవలసిన కమిషనర్,ఔట్ సోర్సింగ్ సిబ్బంది నాయకులతో కలిసి గండికొట్టడానికి సహకరిస్తున్నాని ప్రజలు రుస రుసులాడుతున్న విషయం తెలిసిందే.

**పత్తాలేని టిపిఓ...సారూ..నీ జాడేక్కడ.....?**

పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒక్క టిపిఓ కూడా ఇప్పటివరకు శాశ్వత ఉద్యోగి లేదంటే ఆశ్చర్యం కలిగిస్తుంది. అక్రమ నిర్మాణదారులకు అండగా.. ప్రజల కళ్ల ఎదుటే అనుమతి లేని షెడ్లు,భవనాలు అంతస్తులకు అంతస్తులుగా వెలుస్తుండటం కనిపిస్తున్నా టౌన్ప్లానింగ్ అధికారులకు పట్టించుకోకుండా వచ్చే పదో పరకకు ఆశపడి వ్యవహారం నడిపిస్తున్నట్లు వినికిడి. అదేవిధంగా 5వ డివిజన్ పర్వతాపూర్ రోడ్డులో శభరి గార్డెన్ ఎదురుగా 600గజాలలో భారీ షేడ్డు నిర్మాణం మొదలైన వెంటనే ప్రజలు ఫిర్యాదు చేసిన నెట్వర్క్ పట్టించుకోలేదని ప్రజలు వాపోతున్నారు. కాలనీవాసులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా రంధ్రాలు వేసి వెళ్లి మరోసారి అక్రమ నిర్మాణదారులకు నిర్మించుకోండి అని సలహాలు ఇవ్వడం.. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నా అధికారుల, సంబంధిత కార్పొరేటర్ చేయి తడపందే ఫైల్ కదలదని ప్రజలు ఆవేదన వ్యక్తం సంబంధిత డిపిఓ ఉన్నారా లేరా అనేది ప్రజలకు నేటి వరకు కూడా అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. ఇకనైనా కమిషనర్ చొరవ తీసుకొని టౌన్ ప్లానింగ్ అధికారులకు సరైన గైడెన్స్ ఇచ్చి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వివరణ కోసం వెల్లగా ఆయన అందుబాటులో లేరు.



## విఘ్నేశ్వరుడిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి,బీ సెప్టెంబర్ 14(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని వినాయకుడి మండపంలో జనసేన నాయకుడు భోగాది వెంకటేశ్వరరావు ఆహ్వానం మేరకు కూకట్ పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మరియు తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులు విఘ్నేశ్వరుడి పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. పూజ అనంతరం అసోసియేషన్ సభ్యులు సాయి, భరత్, తేజ స్వామి, టింకు ప్రేమ కుమార్ ను మరియు శంకర్ గౌడ్ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, గడ్డం నాగరాజ్, కిషోర్, తోట శివాజీ, గడ్డం వీర, పులగం సుబ్బు పాల్గొన్నారు.



## లంబోదర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని పూజలు

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే) : రహమత్ నగర్ డివిజన్ కమలానగర్లోని లంబోదర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని పూజలో పాల్గొన్న రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మన్సూర్ షరీఫ్ జిపి జ్ఞానేశ్వర్ అనంతయ్య అహ్మద్ .అండాలమ్మ.పి సాయిలు. ఎన్ మొగులయ్య. నోయల్. నవీన్ ప్రవీణ్. ఆనంద్ .వెంకటేష్. సామ్యూల్ శీను ఇతరులు పాల్గొన్నారు.



**శోభన కాలనీ ఇండస్ట్రియల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో**


## నరసింహారెడ్డి వేలం పాటలో రూ.1,20,116 వేలకు దక్కించుకున్నారు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 14(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభనా కాలనీ ఇండస్ట్రియల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రోడ్ నెంబర్ 4,5 లో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలోని గణేష్ లడ్డూవేలంలో వెంకటరమణ ప్లాస్టిక్స్ నరసింహారెడ్డి వేలం పాటలో రూ. 1,20,116 వేలకు లడ్డూను దక్కించుకున్నారు.



## విఘ్నేశ్వరుని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 14(వాయిస్ టుడే): శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని వివేక్ నగర్ ఆర్.వై అపార్ట్మెంట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ విఘ్నేశ్వరుని దర్శించుకుని లలిత ఆహ్వానం మేరకు విచ్చేసి స్థానిక కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.వై అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

కూకట్ పల్లి, సెప్టెంబర్ 14(వాయిస్ టుడే): గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గోకుల్ ప్లాట్, వెంకటరమణ కాలనీ లోని అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో ప్రత్యేక పూజలతో పాటుగా అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ సిహెచ్ సాంబయ్య,ప్రధాన కార్యదర్శి ఓవి రెడ్డి,ప్రకాశ్ రెడ్డి,ప్రభాకర్,సుబ్బారావు, వెంకట్రావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## గణేష్ మండపంలో సినీనటి ప్రత్యేక పూజలు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి): చిలకలగూడ లో మురళీధర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపంలో సినీనటి గీతా సింగ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ఎంపీ వద్దిరాజుకు ఘన సన్మానం



హైదరాబాద్ : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను శ్రీవాణీ గిరిజా సంగీత నాటక కళాసమితి ఘనంగా సన్మానించింది. కళాసమితి ఆధ్వర్యంలో సుప్రసిద్ధ మృదంగ విద్వాంసులు పద్మశ్రీ డాక్టర్ ఎల్లా వెంకటేశ్వరరావు-త్రిమూర్తులమ్మ సహస్రచంద్రదర్శన మహోత్సవం ఘనంగా జరిగింది. హైదరాబాద్ నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో శనివారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాసమితి అధ్యక్షులు చల్లగాలి (ప్రతికంఠం) వెంకటరాజు,మృదంగ విద్వాంసులు ఎల్లా వెంకటేశ్వరరావులు ఎంపీ రవిచంద్రను పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.

## నిమజ్జన వేడుకల్లో విష సర్పంతో విన్యాసాలు



సికింద్రాబాద్, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) గణేష్ నిమజ్జన వేడుకల్లో నిర్వాహకులు రానురాను వింత పోకడకు పోతున్నారు. జనాలను అలరించేందుకు విష సర్పంతో విన్యాసాలు చేస్తూ చెలగాటం ఆడుతున్నారు. తార్నాక విజయపురి కాలనీలో ఆశీష్పురి అనే వ్యక్తి ప్రతిష్టించిన గణనాథుని ఊరేగింపు శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఇందులో ప్రజలను అలరించేందుకు, ఆకట్టుకునేందుకు వింత పోకడాలకు పోయి అఘోరా వేషదారణ ఉన్న కొందరిని తీసుకొచ్చి పాము (కొండ చిలువ) తో విన్యాసాలు చేశారు. ప్రజల మధ్యలో ఈ విధంగా విష సర్పంతో విన్యాసాలు చేస్తున్న విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు సదరు కొండ చిలువ పామును తీసుకొని వెళ్లారు. పాముతో విన్యాసాలు చేస్తున్న వ్యక్తిపై అదే విధంగా నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినటు సమాచారం.

# వాయిస్ టుడే వార్తకు స్పందన

సికింద్రాబాద్, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి): సమస్యలు పరిష్కరించలేని జిహెచ్ఎంసి అధికారులు అనే శీర్షిక న శనివారం రోజు వాయిస్ టుడే వార్త పత్రికలో ప్రచురితం అయిన కథనానికి గాను జిహెచ్ఎంసి అధికారులు స్పందించి, డి ఈ వెంకటేష్, శానిటేషన్ సిబ్బందితో హాజరై పేరుకుపోయిన చెత్త కుప్పలను పరిశీలించి సిబ్బంది చేత చెత్తను తొలగించారు. ఇకనుంచి ఆ ప్రదేశంలో చేత్త వేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆ ప్రదేశంలో చెత్త వేయకుండా శానిటేషన్ సిబ్బందితో అనౌన్స్మెంట్ చేయించాలని సిబ్బంది ని ఆదేశించారు. చెత్త పేరు పోవడానికి గల కారణాలను పరిశీలించి ఆ స్థలంలో చుట్టు ప్రక్కల నెలల తరబడి వాహనాలు పార్కింగ్ చేయబడి ఉన్నాయని వాటిని తొలగించడానికి ట్రాఫిక్ పోలీసు సహాయం కోరారు. వెంటనే ట్రాఫిక్ సిబ్బంది స్పందించి వారి విధుల్లో భాగంగా వాహనాలను తరలించే ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్తులో ఇలా కొనసాగకుండా జిహెచ్ఎంసి, ట్రాఫిక్ సిబ్బంది జాయింట్ ఆక్షన్ ప్రోగ్రాం ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రజలు పారిశుద్ధ విభాగానికి సహకరించి చెత్తని ఇంటికి వచ్చే జిహెచ్ఎంసి వాహనాల్లో నేరు గా వేయాలని అధికారులు కోరారు. రోడ్డుపై చెత్త వేసిన వారిని కఠినంగా శిక్షిస్తామని అన్నారు.





## ఎంపీ వద్దిరాజు ప్రత్యేక పూజలు

వారాసీగూడ, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సికింద్రాబాద్ వారాసీగూడ ఒకటవ నంబర్ వీధిలో గుడ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ నెలకొల్పిన గణేష్ మండపం వద్ద శనివారం రాత్రి ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ రవిచంద్ర తన చిరకాల అభిమాని యాదా క్రాంతి పటేల్ ఆహ్వానం మేరకు బొజ్జ గణపయ్య దర్శించుకుని గోత నామంతో ప్రత్యేక పూజలు చేశారు,వేద పండితుల ఆశీర్వచనాలతో పాటు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట బీఆర్ఎస్ కొడకండ్ల నాయకులు బాకి ప్రేమ్ కుమార్ తదితరులు ఉన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయి

### ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు

వరంగల్ ( వాయిస్ టుడే) సెప్టెంబర్ 14: వడుప్సా (ట్రస్మా) వరంగల్ డివిజన్ కరస్పాండెంట్ల ఆటల పోటీలు శనివారం నాడు నగరంలోని ఓసిటీ స్టేడియంలో ఘనంగా జరిగాయి. వడుప్సా వరంగల్ జోన్ స్పోర్ట్స్ కన్వీనర్ ఖలీల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్, క్యారం, చెస్ క్రీడా మహోత్సవానికి ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెమురుగొమ్ముల రమేష్ రావు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ రావు మాట్లాడుతూ ఈ క్రీడలు కరస్పాండెంట్ల మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. నిత్యం ఒత్తిడితో కూడుకున్న విధులను నిర్వర్తిస్తున్న కరస్పాండెంట్లకు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ప్రశాంతతను పెంపొందించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. జిల్లా అధ్యక్షులు చల్లా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడో చిన్ననాడు ఆడుకున్న ఆటలు తిరిగి గుర్తు చేసుకుంటూ ఆడడం ఎంతో ఆనందాన్ని కలిగించాయని అన్నారు. వరంగల్ జోన్ కరస్పాండెంట్లు ఆటలు నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలోని వివిధ జోన్ల అధ్యక్ష కార్యదర్శులు చొరవ తీసుకొని ప్రతి జోన్లో క్రీడలు నిర్వహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర సలహాదారు కొమ్మినేని భూపాలరావు, ముఖ్య సలహాదారు చంద్రారెడ్డి, సలహాదారు రవి, వరంగల్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం కనకయ్య, ప్రధాన కార్యదర్శి జన్ను విలియం, కోశాధికారి బాలవారి సుధీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి రామ్మూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు, సురేష్, జాయింట్ సెక్రటరీ అశోక్ కుమార్, ప్రెస్ అండ్ మీడియా కన్వీనర్ పంచకం నర్సయ్య, స్పోర్ట్స్ కన్వీనర్ గిరిధర్, వివిధ జిల్లా బాధ్యులు, జోన్ బాధ్యులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా ఏ వి వి కళాశాలలో కార్యక్రమం



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 14: ఏ వి వి కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డా. ఎస్. అనిత ఆధ్వర్యంలో శనివారం నాడు జాతీయ హిందీ బాషా దినోత్సవ కార్యక్రమం నిర్వహించరు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ భారత దేశం మాతృ భాష హిందీ అని, ఈరోజు హిందీ భాష జాతీయ దినోత్సవం అని కళాశాల విద్యార్థులకు హిందీ భాష యొక్క విశిష్టత ప్రాముఖ్యత ను ఆమె వివరించారు, జనవరి 10 2006 లో హిందీ భాష ను అంతర్జాతీయ%శీ%గా ప్రపంచ వ్యాప్తంగా హిందీ భాష దినోత్సవంగా అధికారికంగా హిందీ భాష కు గుర్తింపు వచ్చిందని ఆమె విద్యార్థులకు తెలిపారు , హిందీ భాష విద్యార్థులు నేర్చుకుంటే వారు దేశం లో యే రాష్ట్రము లోనైనా జీవనం కొనసాగించవచ్చు అని అన్నారు, 14 సెప్టెంబర్ 1950 లోనే హిందీ భాష భారతదేశం సమ్విధానం లో వాడుకలోకి వచ్చిందని ఇప్పటికి వాడుకలో విజయవంతంగా కొనసాగుతుందని హిందీ భాష ను గురించి ఆమె కొనియాడారు, తను హిందీ భాష అధ్యాపకురాలిగా వున్నందుకు ఎంతో గర్వంగా ఉందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో అధ్యాపాక బృందం ఎస్. సంజీవ్, డా. వి. శ్రీధర్, జి. శ్రీనివాస్, వై. చండిశ్వర్, కే. శ్రీనివాస్ రావు, డా. బి. గోపి, స్వప్న, విజ్ఞాన్ తో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారని ఇంచార్జి ప్రిన్సిపాల్ డా. అనిత తెలిపారు.

## నిమజ్జనం రోజు మద్యం అమ్మకాలు బంద్

### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వరంగల్ (వాయిస్ టుడే) సెప్టెంబర్ 14: ఈ నెల 16 గణేష్ విగ్రహాల శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమం వున్న నేపథ్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలో సెప్టెంబర్ 16 (సోమవారం) మద్యం విక్రయాలను నిలిపివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 ఉదయం 6:00 గంటల నుండి 17 ఉదయం 6:00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా వైన్ షాపులు (మద్యం దుకాణాలు) మద్యం సరఫరా చేసే బార్ %డ% రెస్టారెంట్లు, క్లబ్‌లు, హోటళ్ళు మూసివేయాలని ఆదేశించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు సెప్టెంబర్ 16 న మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు తెరిస్తే చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## మదర్ డైరీ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన గుడిపాటి మధుసూదన్ రెడ్డికి అభినందిస్తున్న మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,గుడిపాటి మధుసూదన్ రెడ్డి గారు నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారులు పరస్పర సహాయ సహకార సంఘం మదర్ డైరీ ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎనికైయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రోడ్లుభవనాలు,సినిమాటోగ్రఫీ, శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.కాగా గుడిపాటి మధుసూదన్ తో పాటు మిగతా డైరెక్టర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బలపరిచి ఆరుగురిని డైరెక్టర్లుగా అత్యధిక మెజార్టీ గెలిపించుకొని ఈరోజు ఛైర్మన్ గా గుడిపాటి మధుసూదన్ గారిని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీబీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఉమ్మడినల్లగొండ -రంగారెడ్డి మదర్ డైరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆరుగురు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు,అదేవిధంగా మదర్ డైరీ చైర్మన్ గా మధుసూదన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకుందుకు,డైరెక్టర్లకు, పాల ఉత్పత్తిదారుల చైర్మన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గెలిచిన ఐదు డైరెక్టర్లకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.. ఈ ఎన్నికలకు సహకరించిన ఉమ్మడి నల్లగొండమంత్రులకు,ఎమ్మెల్యేలకు,ఎంపీ కు,ఎమ్మెల్సిలకు, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు,మండల,పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లకు, ప్రజాప్రతినిధులకు,తదితరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డు పొందిన కోడెం శ్రీధర్



వరంగల్ ( వాయిస్ టుడే ) ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ న్యూఢిల్లీ మరియు డిజిటల్ సాటిలైట్ స్కూల్స్ హైదరాబాద్ వారిచే బెస్ట్ ప్రిన్సిపాల్ గా అవార్డు ను న్యూ కౌటిల్య (ఎస్. ఏ ) హై స్కూల్ ప్రిన్సిపాల్ కోడెం సబిత - శ్రీధర్ పొందినరు. ఈ అవార్డును అయన ట్రస్మా చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాజసింహగౌడ్ చేతుల మీదుగా అందుకున్నారని తెలిపారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం లోగల 33 జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు, ఈ అవార్డుకు తనని ఎంపిక చేసిన వాడుప్స అధ్యక్షులు వీరస్వామి, గౌరవాధ్యక్షులు ఆడెపు శ్యామ్, ట్రెజరర్ జ్ఞానేశ్వర్ సింగ్, సెక్రటరీ బిల్లా రవి, చీఫ్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు మొదలగు వారికి ఈ సందర్భంగా కోడం శ్రీధర్ ధన్యవాదములు తెలియజేశారు.

## లంభోదార యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 14: అండర్ రైల్వే గేట్ 35, వ డివిజన్ గణపతి నగర్ 3,వ లైన్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో సందర్బంగా ఎనిమిద వ రోజు లంబోదర యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం నాడు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం చిన్నారులు వివిధ మహిళ లు సాంస్కృతిక కార్యక్రమలలో ఉత్సహం తో పాల్గొన్నారు, సంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమలకు ఉత్సవాలకు, జనసేవ రూలర్ డెవలప్మెంట్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి యాకంబరం,వనపర్తి హరినాథ్ సన్నీ ,అరవింద్ ,రామన్, గణేష్, సుధీర్, ,అనిల్, శ్రీను, రాహుల్ లు తమ సహకారం అందిస్తున్నరు.



# అక్రమాలను వెలికి తీస్తున్న విలేకరులపై ఫిర్యాదులు చేస్తే సహించేది లేదు: బిజెపి నేత పవన్ రెడ్డి

**స్థానికుడు కాకపోయినా ప్రజలు గుండెల్లో పెట్టుకొని ఓట్లు వేసి గెలిపించిన నాయకుడుది వసూళ్లపనేనా.....?**

**అభివృద్ధిని, కార్పొరేషన్ కి రావాల్సిన నిధులను ఈ విధంగా దుర్వినియోగం చేయడం కరెక్ట్ కాదు పవన్ రెడ్డి.**

**అంతర్గత రోడ్ల అధ్వానంగా ఉన్న ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదు.....**

**ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ నాలుగు గోడల మధ్యన ఉన్న రహస్యాలను బయటికి తీసి బాహ్య ప్రపంచాన్ని తెలియజేయడమే జర్నలిస్టుల ప్రధాన వృత్తి.. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా చెప్పబడుతున్న జర్నలిస్టులు సమకాలీన స్థితిగతులు,పరిస్థితులపై ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసే క్రమంలో జర్నలిస్టులు ముందంజలో ఉంటారు.**



మేడిపల్లి (వాయిస్ టుడే జిల్లా ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మూడవ డివిజన్లో జరుగుతున్న అక్రమాలపై కథనాలు రాస్తున్న పత్రిక విలేకరులపై ఫిర్యాదులు చేస్తే ఊరుకోం.... వీధికో అక్రమం... పార్కులో బిల్డింగులు ఏది వదలని అక్రమార్కుడు పత్రిక విలేకరులపై ఫిర్యాదులు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదు అని బిజెపి నేత పవన్ రెడ్డి అన్నాడు. గురువింద కింద నలుపెరగదు అన్న చందంగా తను చేసే అక్రమాలను, ప్రశ్నించిన కాలనీవాసులను కొట్టడం,కాలనీ అధ్యక్షున్ని బెదిరించి చీకట్లో కొట్టడం, గతంలో సంచలనంగా మారింది.గతంలో ఈ పెద్ద మనిషి పైన మేడిపల్లి పోలీస్ స్టేషన్లో కేసు కూడా పెట్టడం జరిగింది. సాయి ప్రియ కాలనీలో ఒక ఫ్లాట్ కు సంబంధించిన విషయంలో అక్రమాలు జరుగుతున్నాయని తెలుసుకున్న ఓ బిజెపి నాయకుడు ఇదేమిటి అని ప్రశ్నించినందుకు నాయకున్ని కొట్టడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లి హాస్పత్రిలో చేరిన విషయాన్ని పవన్ రెడ్డి గుర్తు చేశారు. దీనికి సంబంధించి మేడిపల్లి పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదయింది.ఇలా ఇష్టాను సారంగా గత నాలుగు సంవత్సరాల నుంచి అక్రమాలు అనేకం జరుగుతున్నాయి.ఎవరు ప్రశ్నిస్తే వారిపైన దాడి లేదంటే కేసు నమోదు చేయడం ఇతనికి పరిపాటిగా మారింది.ఇతనిపైన కేసులు నమోదు చేసిన వాటి సంగతి ఏంటి ...? అని పవన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు.సాయి ఐశ్వర్య కాలనీలో ఒక పార్కును ఏదేచ్ఛగా కబ్జా చేసిన వారిని కాలనీ అధ్యక్షులు, కాలనీవాసులందరూ ఈ విషయంపై ఆ నాయకుడిని నిలదీయడంతో మొదట వీరివైపే ఉన్నట్టు నటిస్తూ తర్వాత కోర్టుకు వెల్లాక వీరికి వ్యతిరేకంగా కాలనీ వాళ్లకు వ్యతిరేకంగా పార్కు కబ్జా చేసిన వ్యక్తి వైపు ఉండడం కొసమెరుపు.:-ఆ విషయంలో పార్కును కబ్జా చేసిన వారికి సహకరిస్తూ రెండంతస్తుల బిల్డింగ్ నిర్మించి వారికి అండగా నిలిచాడన్నారు. సదరు కాలనీవాసులు హైకోర్టును ఆశ్రయించగా ఇతనిపైన కమిషనర్ పైన అందరి పైన కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ను ఆదేశించడం జరిగిందన్నారు .ఇంత ఘన చరిత్ర ఉన్న సదరు నాయకుడు ఆటవిక రాజ్యాన్ని ప్రదర్శిస్తే ఊరుకునే పరిస్థితి లేదని పవన్ రెడ్డి హెచ్చరించారు.



## పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

### వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 14: నగరంలో ఈనెల16 సోమవారం నాడు గణేష్ నిమజ్జనం ఊరేగింపు అలాగే మిలాద్ ఉన్ నబి పండుగ ఊరేగింపు ఒకే రోజు వస్తుండడంతో వరంగల్ సిపి అంబర్ కిషోర్ జా ఆదేశాలతో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా పర్యవేక్షణలో శనివారం నాడు ఏసిపి నందిరాం నాయక్ ఆధ్వర్యంలో వరంగల్ సబ్ డివిజన్ పరిధిలోని ముస్లిం మత పెద్దలు అందరితో ఎల్ బి నగర్ లోని క్రిస్టల్ గార్డెన్ లో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఏసిపి నందిరామ్ మాట్లాడుతూ ఒకే రోజు రెండు మతాల పండుగలు వస్తుండడంతో రెండు వర్గాల మధ్య ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ముస్లిం మత పెద్దలని తమ పండుగ ఊరేగింపు ని వాయిదా వేసుకోవాలని కోరగా దానికి ముస్లిం మత పెద్దలు అందరూ చర్చించుకుని వారి యొక్క పండుగ ను ఊరేగింపుని ఈ నెల 19వ తారీకు జరుపుకోవడానికి అంగీకరించారని,ఈ సందర్భంగా అందరూ ఐకమత్యంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వరంగల్ వాతావరణాన్ని ప్రశాంతంగా ఉంచాలని వినాయక నిమజ్జనానికి అందరి సహకారం అవసరమని మరియు మిలద్ ఉన్ నబీ పోలీసుల సహకారం ఉంటుందని ఏసీ పి నందిరాం తెలియజేయడం జరిగినది. ఈ సమావేశనికి కార్పొరేటర్ ఫుర్ ఖాన్ మహమ్మద్ ఆయూబ్, ఎమ్ ఏ సుభాన్ మాజి కార్పొరేటర్ సాదిక్ అబ్దుల్లా, మాజీ కౌన్సిలర్ యాకూబ్ పాషా, ఫక్రుద్దీన్, షేమబిడి ఏజాజ్,ఖుర్షిద్, సైఫుద్దీన్ తదితర ప్రముఖ మత పెద్దలు అందరూ హాజరైనారు, ఈ సమావేశంలో సబ్ డివిజన్ పోలీస్ అధికారులు సీఐ లు తుమ్మ గోపి, మల్లయ్య, మచ్చ శివకుమార్ ఎస్సై వెంకన్న సిబ్బంది హాజరైనారు



## దేశసమగ్రతను కాపాడేపార్టీ బీజేపీ

తొర్రూరు, సెప్టెంబర్ 14 వాయిస్ టుడే : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశం శనివారం తొర్రూరు పట్టణంలో స్థానిక పార్టీ కార్యాలయంలో తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన నిర్వహించారు. ఈసమీక్షా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సభ్యత్వ నమోదు పై సమీక్ష నిర్వహించారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధేశ సమగ్రతను కాపాడే పార్టీ బీజేపీ మాత్రమేనని, ప్రపంచంలో అత్యదిక సభ్యులు కలిగిన పార్టీగా బీజేపీ ఆవిర్భవించింది అని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశాన్ని అభివృద్ధిలో, ప్రజ సంక్షేమంలో ప్రథమ స్థానంలో నిలపడానికి భారతీయ జనతా పార్టీలో సభ్యులమై వికసిత భారతన్ని నిర్మిద్దాం, రాబోయే రెండు నెలలు కార్యకర్తలందరూ కష్టపడి సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు, కింది స్థాయిలో ప్రజాప్రతినిధులను గెలిస్తేనే పార్టీ బలం పెరుగుతుంది, ప్రజలను నేరుగా కలిసే అవకాశం ఉన్న సమయం సభ్యత్వనమోదు కార్యక్రమం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడం ద్వారా పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీని మరింత బలోపేతం చేసుకోవచ్చని, దానికి పార్టీ సభ్యత్వాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. బీజేపి విజయవంతం కోసం కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈసమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సభ్యత్వ నమోదు జిల్లా సహ ప్రముఖ్ దొంగరి మహేందర్, నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్,, తొర్రూరు రూరల్ మండలం అద్యక్షుడు బొచ్చు సురేష్, కస్తూరి పులేందర్, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు సహ ప్రముఖ్ లు పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,రాయపురం రాజకుమార్,కాగు నవీన్,గట్టు రాంబాబు,వినయ్ శర్మ,పప్పుశెట్టి సంతోష్,కుమ్మరికుంట్ల శివ, శ్రీకాంత్, భాస్కర్, సురేష్, పాల్గొన్నారు.



## విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ

వాయిస్ టుడే రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్ 14: వేములవాడ పట్టణంలోని 26 వార్డులో శనివారం రోజున విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మహిళలు కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులు ధరించి విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుంకుమ పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో గణనాధున్ని ప్రతిష్టించి తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా శనివారం రోజున కుంకుమ పూజ నిర్వహించామని, ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. విగ్నేశ్వరుని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఏటా ఇలాగ జరుపుకోవాలని ఆ విఘ్నేశ్వరుని వేడుకున్నారు. కార్యక్రమంలో బాలవ్వ, పుష్పలత,ఈశ్వరి,భారత, కవిత, మౌనిక, కళ్యాణి, నవ్య,భవాని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాల ప్రారంభోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**క్షేత్రస్థాయిలో పరిశీలన**

**పటిష్ఠ ఏర్పాట్లకు అధికారులకు తగు ఆదేశాలు జారీ**



నర్సంపేట ( వాయిస్ టుడే) సెప్టెంబర్: 14 ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాలల ప్రారంభోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధికారుల ను ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లా నర్సంపేటలోని పాకాల రోడ్డు లో నూతనంగా నిర్మించిన నూతనంగా నిర్మించిన జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాలలను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాలలను ఈనెల 17న ప్రారంభినచనున్నట్లు ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రెవిన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా రానున్నారని తెలిపారు.

50 మంది వైద్య విద్యార్థులకు సరిపడే విధంగా ప్రొఫెసర్లను ఇతర సిబ్బంది నియమించడం జరిగిందని, జిల్లా ఆసుపత్రికి అనుగుణంగా పరికరాలు వైద్యులను నియమించడం దాదాపు పూర్తయిందని అన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నటువంటి ఎనిమిది నూతన కళాశాలలు వైద్యశాలలో నర్సంపేట ఆసుపత్రికి కళాశాలకు మాత్రమే అవకాశం వచ్చిందని ఎమ్మెల్యే మాధవరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ ప్రారంభోత్సవ ఏర్పాట్లకు నియమించిన అధికారులు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తమకు కేటాయించిన విధులను అంకితభావంతో నిర్వర్తించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేయబోయే ఇందిరా మహిళ శక్తి కాంటీన్ ను కలెక్టర్, ఎమ్మెల్యే లు పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో కలెక్టర్, ఎమ్మెల్యే లు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్, ఆర్డీవో కృష్ణవేణి, డీసీపీ రవీందర్, డిఎమ్అండ్ హెచ్ఓ వెంకటరమణ, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదనరావు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా అధికారులు, డాక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప్ రామకృష్ణ

వాయిస్ టుడే, సెప్టెంబర్ 14: విఘ్నేశ్వరుడి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ రామకృష్ణ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 26వ వార్డు భవంతరావునగర్ లో యాదవ్ యువసేన ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని మండపం వద్ద మావిళ్ళ లక్ష్మీరాజం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ తదితరులు పాల్గొని అన్నదానం చేశారు. విగ్నేశ్వరుకి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు, తదితరులు ఉన్నారు.





## కెడిపి కింగ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజలు

వాయిస్ టుడే ప్రతినిధి వేములవాడ రూరల్ సెప్టెంబర్ 14: వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో కెడిపి కింగ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక నవరత్రోత్సవాల్లో భాగంగా శనివారం వినాయక మంటపం వద్ద గ్రామ పురోహితులు బాయ్ సుమన్ శర్మ పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుంకుమ పూజా కార్యక్రమం మహిళల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కెడిపి కింగ్స్ యూత్ క్లబ్ సభ్యులు గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు వినాయకున్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కేడిపి కింగ్స్ యూత్ క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# పోషకాహారం తీసుకోవాలి

**అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**ఎనీమియా నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**లింగన్నపేట- గంభీరావుపేట మార్గంలో డైవర్షన్ రోడ్డు పనుల పరిశీలన**



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 14: గర్భిణులు, బాలింతలు, పిల్లలు పోషకాహారం తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఎనీమియా నిర్ధారణ పరీక్షల ప్రత్యేక శిబిరాలు ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రారంభం కాగా, గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎనీమియా నిర్ధారణ పరీక్షలు చేపడుతున్న తీరును పరిశీలించారు. ముందుగా పరీక్షల కోసం ఎందరు వచ్చారో ఆరా తీసి, వివరాలు నమోదు చేసిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలకు పరీక్షలు చేస్తుండగా పరిశీలించారు. లింగన్నపేట పీ హెచ్ సీ లో ఎందరి పరీక్షలు చేశారో వైద్యుడిని అడిగి తెలుసుకున్నారు. 108 మందికి ఎనీమియా నిర్ధారణ పరీక్షలు చేశామని కలెక్టర్ దృష్టికి పీ హెచ్ సీ వైద్యుడు వేణుగోపాల్ రెడ్డి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. గర్భంలో బాలింతలు మీ మీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతినెల పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. రక్త శాతం తక్కువ ఉన్న వారు మందులు, పండ్లు, డ్రైఫ్రూట్ తీసుకోవాలని పేర్కొన్నారు.

అనంతరం పీ హెచ్ సీ ఆవరణ, ల్యాబ్, మందులగది, ఇన్ పేషెంట్ గదులను, అలాగే డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు చేస్తుండగా పరిశీలించారు. ముగ్గురికి పరీక్షలు చేయగా అందరికీ నెగిటివ్ వచ్చినట్లు వైద్యులు తెలిపారు. పీ హెచ్ సీ ఆవరణను గ్రామపంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించుకోవాలని వైద్యుడికి కలెక్టర్ సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న నేపథ్యంలో దవాఖానకు వస్తున్న అందరికీ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని వివరించారు. డెంగ్యూ నిర్ధారణ కిట్లు ఎన్ని ఉన్నాయో ఆరా తీశారు. ఏమైనా మందులు, నిర్ధారణ పరీక్షల కిట్లు అవసరం ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇక్కడ వైద్య సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఉన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సవానికి పటిష్ట బందోబస్తు

**భక్తులు, మండపాల నిర్వహకులు పోలీస్ వారి సూచనలు పాటిస్తూ నిర్దేశించిన సమయానికి నిమార్జనం పూర్తి చేయాలి.**

**గణేష్ శోభయత్రలో ఎట్టి పరిస్థితుల్లో డిజేలను అనుమతి లేదు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**



వాయిస్ టుడే రాజన్న సిరిసిల్ల జిల్లా: శనివారం సాయంత్రం రోజున సిరిసిల్ల పట్టణ పరిధిలోని బివై నగర్, జేపీ నగర్, పద్మనగర్, సిక్ వాడ ,సంజీవయ్య నగర్ మొదలగు ప్రాంతల్లో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలని పరిశీలించి నిర్వహకులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనోత్సవానికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని,భక్తులు, మండపాల నిర్వహకులు పోలీస్ వారి సూచనలు పాటిస్తూ నిర్దేశించిన సమయానికి నిమార్జనం పూర్తి చేయాలన్నారు.

**నిబంధనలు తప్పక పాటించాలి..**

నిమజ్జనం రోజున ఎట్టి పరిస్థితుల్లో డి.జే లకు అనుమతి లేదు. గణేష్ మండపాల నిర్వహకులు ఆలస్యం చేయకుండా నిర్దేశించిన సమయనికి నిర్జనం పూర్తి చేయాలి. శోభాయాత్ర సమయంలో ఇతరుల మనోభావాలు దెబ్బతినెల పాటలు పెట్టిన, బాణాసంచా కలుస్తూ ఇబ్బందులకు గురిచేసిన కఠిన చర్యలు తప్పవు. మద్యపానం సేవించి శోభయత్రలో ఇతరులకు ఇబ్బందులు గురి చేస్తే చర్యలు తప్పవు.

**జిల్లాలో 2200 విగ్రహాలు**

జిల్లాలో మొత్తం 2200 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారని, సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 400, వేములవాడ పట్టణంలో 300, ఆయా మండలాలు, గ్రామాల్లో కలిపి మొత్తం దాదాపు 2200 ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా నిర్ణీత సమయానికి విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలని, వేడుకలు ఏలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. ఎస్పీ గారి వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ, మొగిలి ,సిబ్బంది ఉన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం
## కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

**బోయినిపల్లి మండల కేంద్రంలో సి పి ఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి కి ఘన నివాళి**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 14 : అఖిల భారత సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారా%శీ% ఏచూరి గత 20 రోజులుగా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్తో బాధపడుతూ మరణించారు. ఆయనకు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల శాఖ పక్షాన అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘన నివాళులు, జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గురజాల శ్రీధర్ మాట్లాడుతూ ఆయన మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు ఆయన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి విద్యార్థి దశ నుండి ఎస్ఎఫ్ఐ విద్యార్థి గా వామపక్ష భావజాలకు ఆకర్షితుడై పీడిత వర్గాల కొరకు మరియు భారత దేశంలో సమా సమాజ నిర్మాణం కోసం తన జీవితాంతం ఎర్రజెండ బాటలో ఉండి పోరాడిన మహనీయుడు. బడుగు , బలహీన వర్గాల , మరియు కార్మిక వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన యోధుడు తన జీవితంలో ఎలాంటి మచ్చ లేకుండా నీతి నిజాయితీకి మారుపేరుగా ఒక గొప్ప మేధావిగా బహుభాషా కోహిదుడిగా ప్రశంసలు అందుకున్న మహనీయుడు,,2005, నుంచి 2017, వరకు రాజ్యసభ సభ్యులుగా మరియు పార్లమెంట్ సభ్యుడిగా కూడా కొనసాగినాడు.ఆయన ఆశ య సాధనల కోసం ఆయన వారసులుగా నిరంతరం రాబోయే కాలంలో ఆయన స్ఫూర్తిని అందిపుచ్చుకొని తన ఆశయమే మా మార్గంగా నిరంతరం రాబోయే కాలంలో పీడిత వర్గాలకై, శ్రామికులకై, కార్మిక వర్గాల కోసం పోరాటం నిర్వహిస్తామని తెలుపుతూ, యువత కూడా ఆయన ఆశయాలను అందిపుచ్చుకొని కమ్యూనిజం వైపు బాటలు వెయ్యాలని కోరుకుంటూ కామ్రేడ్ సీతారాం ఏచూరి గారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచా అశోక్, మండల నాయకులు కదుదుల రవి, ఆవుల రాములు, పొత్తూరి నరసయ్య, కార్మికులు పొత్తూరి మహేందర్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లిలో ప్రారంభమైన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**ప్రతి బూతులో 200 పైగా సభ్యత్వాలు చేయించాలి**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 14: భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బింగి వేణు మాట్లాడుతూ ప్రతి బూతులో 200 సభ్యత్వాలు చేయాలని 200 సభ్యత్వాలు చేయాలంటే గ్రామంలో ఉన్న ప్రతి కార్యకర్త కష్టపడి సభ్యత్వ నమోదు చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, చొప్పదండి నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశురాములు ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్, దళిత మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, బిజెపి మండల ఉపాధ్యక్షులు బోగోజి గంగాధర్ చారి, బిజేపీ మండల కార్యదర్శి బోటుకు తిరుపతి, బిజెపి నాయకులు, ఇల్లందుల బాలయ్య,సారం పెల్లి రాజు, కొను కటి హరీష్ భూత్ అధ్యక్షులు బోయిని ప్రసాద్, బుర్ర ప్రదీప్, మోడీ నిఖిల్, కళ్యాణం అనిల్,సూదుల సాయి, తుమ్మనపల్లి కిరణ్, రాజూరి కిరణ్, తిప్పర వేణి శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.





## వినియోగదారులకు ఉత్తమ సేవలందించడమే సెస్ ప్రధాన లక్ష్యం

**సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 14: విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్ తెలిపారు. కొత్తపేట గ్రామంలో నూతన విద్యుత్ నియంత్రికను శుక్రవారం ప్రారంభించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న నియంత్రికపై అదనపు భారం పడి ఇబ్బందులు ఎదురవుతున్నట్లు రైతులు తమ సమస్యలను వివరించడం తో వెంటనే నూతన నియాత్రికను మంజూరు చేయించి ప్రారంభించినట్లు తెలిపారు .గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు సంస్థ అభివృద్ధికి వినియోగదారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సెస్ ఏఈ ప్రశాంత్, సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు.



## బిజెపి నాయకురాలు బండారు గాయత్రీ దేవి ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా రోడ్డుకు మరమ్మతులు

కరీంనగర్ సెప్టెంబర్ 14(వాయిస్ టుడే)కరీంనగర్ నగరపాలక సంస్థ 32వ డివిజన్ లో అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు నిర్మాణ మరమ్మతుల కోసం స్థానిక బిజెపి నాయకురాలు బండారి గాయత్రి దేవి, కార్యకర్తలు ముందుకు వచ్చారు. ముఖ్యంగా డివిజన్లో అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణ పనులతో స్థానిక ప్రజలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి పూర్తిగా గుంతల మయంగా మారిన అధికారులు ఎలాంటి చర్యలు చేపటకపోవడంతో బండారు గాయత్రి ఆధ్వర్యంలో స్థానిక బిజెపి కార్యకర్తలు స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా రహదారిపై ఉన్న గుంతలను కాంక్రీట్ డస్ట్ తో మూసివేశారు. ప్రధానంగా సోమవారం రోజున జరిగే వినాయక నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది , అసౌకర్యం తలెత్తకుండా ఉండేందుకు తమ వంతు ప్రయత్నం చేశామని గాయత్రి ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్థానిక నాయకులు కార్యకర్తలు తాడూరి కిరణ్ రెడ్డి, శ్రీనివాస్, వినోద్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతికి 36 రకాల నైవేద్యాలు సమర్పించిన భక్తులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 14: బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద భక్తులు 36 రకాల నైవేద్యాలు సమర్పించి ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం మిర్యాల భవ్య ప్రదీప్ రెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గుడి సౌమ్య వెంకటకృష్ణారెడ్డి, మిర్యాల సువర్ణ,మిర్యాల సుజాత,భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కన్నుమూత

**జమ్మికుంట కాంగ్రెస్ శ్రేణుల్లో విషాద ఛాయలు**



జమ్మికుంట సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రెండు పర్యాయాలు మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవిని చేపట్టిన నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డీ శనివారం ఉదయం ఒంటి గంట ప్రాంతం లో గుండె పోటు తో మరణించారు. శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి ములుగు జిల్లాకు వెళ్లి దైవ దర్శనం అనంతరం తిరిగి రాత్రి ఇంటికి చేరుకున్నారు. శనివారం తెల్లవారి జామున గుండెపోటు రావడంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు దగ్గరలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సమ్మిరెడ్డి ఈ చుట్టు పక్కల ఎన్నో గ్రామాలకు సుపరిచితుడైన గొప్ప నాయకుడు,అలాగే దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి కి అత్యంత సన్నిహితుడు. సమ్మిరెడ్డి మరణంతో కాంగ్రెస్ శ్రేణుల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించడానికి పలువురు ప్రముఖులు జమ్మికుంట లోని ఆయన నివాసానికి విచ్చేశారు.

## ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు, చల్లని దీవెనలు అందరిపై ఉండాలి

**సుంకె రవిశంకర్, మాజీ శాసన సభ్యులు**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 14 : ఈరోజు బోయినిపల్లి మండల కేంద్రంలో హనుమాన్ నగర్ లో గణపతి నవరాత్రులు సందర్భంగా పూజ కార్యక్రమంలో మాజీ శాసన శాసన సభ్యులు సుంకె రవిశంకర్, మరియు స్థానిక భారాస నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు, చల్లని దీవెనలు రాష్ట్రం ప్రజలపై సుభిక్షంగా ఉండాలని కోరారు. ఆయన వెంట మాజీ సర్పంచులు గుంటి శంకర్, చిందం రమేష్, కొప్పుల మల్లేశం, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జు, భారాస నాయకులు పర్శ మల్లేశం, భీమానాతుని రమేష్, నల్లగొండ అనిల్ కుమార్, కమల్ గౌడ్, మల్లారపు చందు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: సిడిపిఓ సౌందర్య



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 14: గర్భిణులు, బాలింతలు, పిల్లలు మంచి పోషకాహారం తీసుకోవాలని సిడిపిఓ సౌందర్య సూచించారు .ఎనీమియా నిర్ధారణ పరీక్షల ప్రత్యేక శిబిరాలు ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రారంభం కాగా బోయిన్పల్లి మండల కేంద్రంతో పాటు దేసాయిపల్లి లో ఎనిమియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. బోయినపల్లి వైద్యాధికారి రేణుక ఆధ్వర్యం లో గర్భిణీలకు, బాలింతలకు, ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ సౌందర్య మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు వారి పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతినెల పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. రక్త శాతం తక్కువ ఉన్న వారు మందులు, పండ్లు, డ్రైఫ్రూట్ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నిర్మల, హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు ఉన్నారు

## ఘనంగా కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**బోయినపల్లి స్కూల్ అడ్డా వినాయకుని వద్ద ఘనంగా దీపారాధన**




వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 14: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద స్కూల్ అడ్డ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి... నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి స్థానిక మహిళలు వినాయకునికి విశేష పూజలు నిర్వహించి దీపారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు...ఈ సందర్భంగా మహిళలు వినాయక మంటప ఆవరణలో వివిధ రకాల పూలతో స్వస్తిక్,ఓంకారం,కమలం,లింగాకారంలో దీపాలు ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో దీపారాధన చేశారు.

# సీతారాం ఏచూరి మృతి పేదల పోరాటాలకు తీరని లోటు: మచ్చ వెంకటేశ్వర్లు




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 14: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంచి కంటి భవన్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి మార్క్సిస్టు మేధావి బహుభాషా కోవిదుడు పోరాటయోధుడు సీతారాం ఏచూరి ఆకస్మిక మరణం వామపక్ష లౌకిక ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంచికంటి భవన్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు అనంతరం జరిగిన సభలో సీతారాం ఏచూరి మరణ వార్తతో దేశ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారని పేర్కొన్నారు ,తెలుగు గడ్డమీద పుట్టిన కమ్యూనిస్టు మేధావి ఏచూరి 50 సంవత్సరాల పైగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటాలకు దేశవ్యాప్తంగా నాయకత్వం వహించారు, ఎమర్జెన్సీ కాలంలో నియంత్రత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య హక్కుల కోసం జేఎన్ యూ విద్యార్థి నాయకుడిగా పోరాటాలు చేశారని పేర్కొన్నారు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా వాము పక్ష లౌకిక ప్రజాతంత్ర శక్తులను ఐక్యం చేయడంలో ఏచూరి కీలక పాత్ర నిర్వహించారని వారు తెలిపారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమం తోటి ఏచూరి కి మంచి సంబంధాలు ఉన్నాయని సిపిఎం అభ్యర్థులుగా పోటీ చేసిన కుంజా బుజ్జి సున్నం రాజయ్య ,మీడియం బాబురావు గెలుపు కోసం పలు సందర్భాల్లో సీతారామ్ ఏచూరి భద్రాచలం నియోజకవర్గం లో పర్యటించారని గుర్తు చేశారు, మతోన్మాద భావజాలంపై పదునైన దాడి చేసిన మార్క్సిస్టు మేధావి ఏచూరి అని కొనియాడారు ,ఉత్తమ పార్లమెంటేరియన్ గా గుర్తింపు పొందారని వర్తమాన రాజకీయాలు జాతీయ అంతర్జాతీయ రాజకీయాలపై అపారమైన అవగాహన కలిగిన గొప్ప రాజకీయవేత్త ఏచూరి మరణం భారతదేశ ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా సైతాన్తిక పోరాటాన్ని నిర్వహిస్తూ వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యత కోసం కృషి చేయడమే సీతారాం ఏచూరి కి చివరకిచ్చే నివాళి అని వారు పేర్కొన్నారు , కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుదీర్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఊకంటి రవి, బాలకృష్ణ, సిద్దెల రాములు, సోల్తి రఘు, నందిపాటి రమేష్, రుహీన,నాగదుర్గ,మెస్సు రామకోటమ్మ , జ్యోతి,రమ, శారద,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల వలలోచిక్కి మోసపోయిన బాధితుల సొమ్ము అప్పగింత

### ఇరువురి బాధితులకు రెండు లక్షల రూపాయలు అప్పగించిన సైబర్ పోలీసులు

ఏలూరు, జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ పోలీసులు ఎన్నిసార్లు హెచ్చరిస్తున్న మోసపోతున్న వారు మోసపోతూనే ఉన్నారు. సైబర్ నేరగాళ్లు తమ బ్యాంకు అకౌంట్ నుంచి డబ్బును తస్కరించిన తరువాతే మేల్కొంటున్నారు. సైబర్ నేరగాళ్లు రాష్ట్రంలో ఏదో మూల ఆన్లైన్ మోసాలకు పాల్పడుతూనే ఉన్నారు. అమాయకులను టార్గెట్ గా చేసి ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు ఎదుటి వారి కి ఆశను చూపించి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశ కలిగిన ఆన్లైన్ మోసగాళ్లు యువతను టార్గెట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జంగారెడ్డిగూడెం కి చెందిన ఒక మహిళ నుండి 90 వేల రూపాయలు, ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఒక వ్యక్తి నుండి లక్ష పదివేలు వెరసి 2 లక్షల రూపాయలను సైబర్ నేరగాళ్లు ఆన్లైన్ ద్వారా దొంగిలించబడిన సొమ్మును ఏలూరు సైబర్ సెల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మధు వెంకటరాజు రికవరీ చేసి బాధితులకు అందజేశారు. వివరాల్లో పెడితే ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఒక మహిళ సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ఆన్లైన్ ఇన్వెస్ట్మెంట్ అనే అడ్వర్టైజ్మెంట్ ను చూసి తనకు ఎక్కువ వడ్డీ వస్తుందని ఆశ చూపించిన వారి మాటలు నమ్మి 90 వేల రూపాయలను పోగొట్టుకున్న విషయం పై సైబర్ క్రైమ్ 1930 కి ఇచ్చిన రిపోర్టు పై ఏలూరు జిల్లా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది దర్యాప్తును ప్రారంభించారు. అదేవిధంగా ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కి సంబంధించిన మరొక వ్యక్తి సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ఆన్లైన్ ఇన్వెస్ట్మెంట్ అనే అడ్వర్టైజ్మెంట్ ను చూసి తనకు ఎక్కువ వడ్డీ వస్తుందని ఆశ చూపించిన వారి మాటలు నమ్మి 1,10,000 రూపాయలను పోగొట్టుకున్న విషయం పై సైబర్ క్రైమ్ 1930 కి ఫిర్యాదు చేశారు. దీనిపై ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు జిల్లా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మధు వెంకట రాజ మరియు వారి సిబ్బంది పై రెండు కేసులను దర్యాప్తు చేసి ఇరువురు పోగొట్టుకున్న మొత్తం 2 లక్షల రూపాయలు రికవరీ చేసి సొమ్ము పోగొట్టుకున్న వారికి అందజేశారు. దీనిపై సైబర్ క్రైమ్ ఎస్సై మధు వెంకటరాజు, సిబ్బందికి బాధితులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## అవాలతో అద్భుత గణపతిని చిత్రించిన రామకోటి రామరాజు



వాయిస్ టుడే సెప్టెంబర్ 14( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా గజ్వేల్ వినాయక నవరాత్రుళ్ళో భాగంగా అవాలను ఉపయోగించి గణపతి చిత్రాన్ని అత్య అద్భుతంగా చిత్రించి శనివారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి. భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, సేవారత్న, కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుణ్ణి ఏ విదంగా పూజించిన పొందే ప్రతిఫలం అమోగం అన్నారు.

## ఖైరతాబాద్ గణేశుడిని దర్శించుకున్న అధ్యక్షులు స్వామి



వాయిస్ టుడే సెప్టెంబర్ 14( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) గజ్వేల్ జగదేవ పూర్ గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని గణేశున్ని కోరుకున్నట్లు తిగుల్ నర్సాపూర్ గ్రామ టి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు స్వామి అన్నారు. శనివారం కుటుంబ సభ్యులతో కలిసి ఖైరతాబాద్ గణేష్ ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైరతాబాద్ గణేష్ నీ దర్శించుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి గ్రామ ప్రజలను కాపాడాలని దేవుడిని కోరుతున్నట్లు చెప్పారు.

## చారిత్రాత్మక నేపథ్యం కలిగి నగరం రాజమహేంద్రవరం

### వైద్య శాఖామంత్రి కుమార్ యాదవ్..



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) చారిత్రాత్మక నేపథ్యం కలిగి రాజమహేంద్రవరంలో నిర్మించిన వైద్య కళాశాలను, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సందర్శించి రోగులకు అందిస్తున్న సేవలపై సమీక్ష చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జిల్లా ప్రధాన ఆసుపత్రి, వైద్య కళాశాల సందర్శన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. రోకులకు సకాలంలో వైద్య సేవలు అందించే దిశగా సుమారు 350 మంది వైద్యులు ఉంటే, 750 కి పై గా బెడ్స్ ఉన్నాయన్నారు.రోజుకు వెయ్యికి పైగా ఓపీలు ఉంటాయన్నారు.ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు, సిబ్బందికి జీతభత్యాలు ఇచ్చే విధాన్ని గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు అన్నారు. రాజమండ్రి జి జి హెచ్ లో 304 మంది వైద్యులు వైద్య సిబ్బంది ఉండాల్సి ఉండగా 180 మంచి మాత్రమే ఉన్నారన్నారు. ఆసుపత్రిలో 98 మంది సూపర్ స్పెషాలిటీ ఉంటే 28 ఖాళీలు ఉన్నాయన్నారు. నూతన వైద్య కళాశాలలో మౌలిక సదుపాయాలు ఫ్యాకల్టీ లేకుండా వైద్య విద్యను విద్యార్థులకు ఎలా అందిస్తారని గత ప్రభుత్వాని మంత్రి ప్రశ్నించారు. ఒక ప్రభుత్వం వైద్య రంగంలో 2500 కోట్ల రూపాయలు బకాయి ఉందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల కాలంలోనే 652 కోట్లు వైద్య ఆరోగ్య రంగానికి చెల్లించడం జరిగిందన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు






రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే) మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో గల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రంలో శనివారం 35 మంది తల సేమియా వ్యాధిగ్రస్తులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి తల సేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు వారి కుటుంబ సభ్యుల (హెచ్.బి.ఏటు) రక్త పరీక్షలు చేయించుకోవాలి కోరారు. వ్యాధిగ్రస్తులు జన్యుపరమైన డిఎన్ఏ పరీక్ష కూడా చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్య శ్రీ పథకంతో పాటు రాబోవు కాలంలో సదరం సర్టిఫికెట్ కూడా పొందవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు తల సేమియా ట్రాన్స్లేషన్ సెంటర్ ఇంచార్జ్ కాసర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పేషంట్ తల సేమియా సికిల్ సెల్ వ్యాధి పై అవగాహన కల్పించడంతో పాటు హిమోగ్లోబిన్ తొమ్మిది గ్రాములు సికిల్ సెల్ పేషంట్ ఏడు గ్రాములు తప్పనిసరిగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్క పేషంట్ వారి తల్లిదండ్రుల కుటుంబ సభ్యుల బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ (హెచ్.ఎల్.ఏ) మ్యాచింగ్ టెస్ట్ చేయించుకోవాలని మ్యాచింగ్ అయిన వారు బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల స్టేట్ ఎంసీ మెంబర్ వి మధుసూదన్ రెడ్డి ,జిల్లా కోశాధికారి కె సత్యపాల్ రెడ్డి ,రక్తనిధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో లక్ష పుష్పార్చన

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: శ్రీ లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయంలో ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శ్రీ స్వామి వారి ఆలయ ముఖ మండపం ఆవరణలో వైభవంగా అర్చకులు వేదపండితులు వేదమంత్రాలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ భాస్కరరావు,సిబ్బంది పాల్గొన్నారు.



## పవిత్రోత్సవాల్లో మూడో రోజు నీరాజనం మంత్రపుష్పాలు

**శ్రీ మద్ది అంజన్న సేవలో భక్తులు..**

**నేడు మధ్యాహ్నం మూడు గంటల నుంచి స్వామివారి గర్భాలయ దర్శనం..**

**దేవస్థానం ఈవో ఆకుల కొండలరావు వెల్లడి..**

జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే) ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మద్ది ఆంజనేయస్వామి దేవస్థానంలో మూడవ రోజు శ్రీ స్వామి వారి పవిత్రోత్సవాల లో భాగంగా శనివారం విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం,సప్త కలశస్నపన, పవిత్ర ఆరోహణ, శాంతి హెూమములు, చతుర్వేద ద్యాయనం నీరాజన మంత్ర పుష్పములు వైభవంగా జరిగినట్లు దేవస్థానం ఈవో ఆకుల కొండలరావు తెలిపారు. సాయంత్రం 6.00 గంట లకు విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, మాహా శాంతి హెూమములు, చతుర్వేద ద్యాయనం నీరాజన మంత్ర పుష్పములు జరిగినట్లు తెలిపారు. అదే అదే విధంగా15 వ తేదీ ఆదివారం ఉదయం 6.00 గంటల నుండి పవిత్ర విసర్జన, మాహాపూర్ణాహుతి, దీక్షా విరమణ, మహదాశీర్వచనం, పండిత సత్కారములు జరుగుతాయని ఈవో కొండలరావు తెలిపారు. అనంతరం మద్యాహ్నం 3.00 గంట ల నుండి శ్రీ స్వామి వారి గర్భాలయ దర్శనం పునఃప్రారంభించబడుతుందని ఆలయ కార్య నిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.ద



## వందే భారత్ రైలుకు మంచిర్యాలలో హాల్టింగ్ ఇవ్వాలి

రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే): హైదరాబాద్ నుంచి నాగపూర్ మధ్య ఈ నెల 15న ప్రారంభమయ్యే వందే భారత్ రైలుకు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఇవ్వాలని మంచిర్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ కోరారు. మంగళవారం మంచిర్యాల రైల్వే స్టేషన్ మేనేజర్ రవీందర్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా మంచిర్యాల ఆనుకొని ఉన్న పారిశ్రామిక ప్రాంత ప్రజలు, అధికారుల సౌకర్యార్థం వందే భారత్ రైలుకు మంచిర్యాలలో హాల్టింగ్ ఇవ్వాలని కోరడం జరిగింది. బిజెపి నాయకులు, బిజెపి రైల్వే మినిస్టర్లను కలసి వినతి పత్రాలు ఇస్తుంటే వడ్డించే వాడే ఆకలి అన్నట్టు ప్రజల్ని నమ్మబలికే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. మంచిర్యాల కేంద్రంలో అనుకొని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్, సింగరేణి సంస్థ ప్రజలు, అధికారులు వివిధ ప్రాంతాలకు సునాయసంగా పోయేందుకు ఈ రైలు ఉపయోగపడుతుందని,ప్రజల ప్రయోజనాల దృష్ట్యా మంచిర్యాల జిల్లా కేంద్రంలో హాల్టింగ్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఖలిందర్ అలీ ఖాన్, జోగుల మల్లయ్య ,మిట్టపల్లి శ్రీనివాస్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు ,దేవి పోచన్న, కుంచాల శంకరయ్య, కోడి వెంకటేశం, నాయకులు రాయమల్లు ,ప్రభాకర్లు పాల్గొన్నారు.



## కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే): సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు డిమాండ్ చేసింది. శనివారం రామకృష్ణాపూర్ ఏరియాలోని కార్మికుల అడ్డాల వద్ద వేతనాల పెంపుదలకై పోరుబాట కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు గంధం రవి, పెద్ద లచ్చన్న మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న వివిధ విభాగాల కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచడంలో రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు మొండిగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. పెరిగిన ధరను అనుకూలంగా వేతనాలు రాకపోవడంతో కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2007 నుండి కనీస వేతనాల జీవోలను సవరించకపోవడం కొత్త జీవోలను ఇవ్వకపోవడం వల్ల కార్మికుల వేతనాలు పని బారెడు,వేతనం మూరెడు అనే చందంగా తయారైంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం 2022 జనవరిలో జీవో ముగిసిన ఇప్పటివరకు కొత్త జీవోను ఇవ్వలేదని ప్రభుత్వాలు కార్మికుల పక్షాన మొండిగా వ్యవహరిస్తున్నాయని అన్నారు.ఎన్నికల వేల అనేక హామీలు ఇచ్చిన తీరా గెలిచిన తర్వాత కార్మికులకు మొండి చేయి చూపిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వాలు కనీస వేతనాల జీవోలను విడుదల చేసి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సివిక్, రైల్వే సైడ్, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.



## గణనాథుడిని దర్శించుకుని, స్థానికులతో కలసి సహపంక్తి భోజనం చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 14 : నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం లో ఉట్నూర్ మండలంలోని లక్కారం గ్రామపంచాయతీలోని హనుమాన్ ఆలయ ప్రాంగణంలో గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని శనివారం ఖానాపూర్ నియోజవర్గ శాసనసభ్యుడు వెడ్మ బొజ్జు పటేల్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.ప్రజలంతా ఆయుఆరోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు బాగా ఉండాలని వేడుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం గణేష్ మండపాలకు ఉచిత కరెంటును అందిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సాయిరాం గణేష్ మండలి సభ్యులు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారిని శాలువాతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే స్థానికులతో కలసి సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు,మహిళలు,యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.



## వాకదాని సాయి యాదవ్‌ని అభినందించిన పొంగులేటి

ముదిగొండ మండలం సెప్టెంబర్ 14: ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య తనయుడు సాయి కృష్ణ యాదవ్ గత కొన్ని రోజుల క్రితం నేపాల్ లో జరిగిన ఇంటర్నేషనల్ కబడ్డీ పోటీలలో గెలుపొంది సిల్వర్ మెడల్ పతాకాన్ని అందుకున్నారు.. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో కలిసి పూల బొకే ఇచ్చి అభినందించి ఇంకా గొప్ప గొప్ప స్థాయి పోటీలలో పాల్గొని జిల్లా కి రాష్ట్రానికి మంచి పేరు తేవాలని అన్నారు.ముదిగొండ మండల పొంగులేటి క్యాంప్ ఇన్చార్జి దేవరపల్లి అనంతరెడ్డి, న్యూ లక్ష్మీపురం గ్రామ మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య,మండల సేవాదల్ మాజీ అధ్యక్షులు ఊరుకొండ రాజు,నాయకులు ఖాసీం బాబు,బసవయ్య తదితరులు ఉన్నారు.



## భద్రాచలం వద్ద గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు : ఎస్పీ రోహిత్ రాజ్

భద్రాచలం, సెప్టెంబర్ 14 (వాయిస్ టు డే )భద్రాచలం వద్ద గోదావరి నదిలో గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా 1537 గణేష్ విగ్రహాల తో ఉత్సవాలు జరిగినట్లు పేర్కొన్నారు. గోదావరి నది కరకట్ట వద్ద గణేష్ నిమజ్జోత్సవం జరిగే ప్రదేశాలను ఎస్పీ రోహిత్ రాజ్ శనివారం పరిశీలించారు. గణేశ్ నవరాత్రులు ముగించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు,ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని తెలిపారు.నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు,బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు.ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు.చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో మొత్తం 1537 విగ్రహాలతో పాటు,రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఇలాంటి సౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ ఐటీసి కాంట్రాక్టర్ పాకాల దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

# దేశం గొప్ప రాజనీతిజ్ఞుడుని కోల్పోయింది

### ఏచూరి సంతాప సభలో పలువురి నివాళి



భద్రాచలం, సెప్టెంబర్ 14 (వాయిస్ టు డే ) దేశం మంచి కమ్యూనిస్టు యోధున్ని, గొప్ప రాజనీతిజ్ఞుణ్ణి కోల్పోయిందని పలువురు పేర్కొన్నారు. శనివారం సీపీఎం ఏర్పాటు చేసిన సీతారాం ఏచూరి సంతాప సభ లో రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఘన నివాళులు అర్పించారు. ఏచూరి జీవిత విశేషాలను, ఆయన సాగించిన పోరాటాలను నెమర వేసుకున్నారు. గొప్ప ధీరోదాత్తుడు ని కోల్పోయామని, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికే తీరని లోటు అని పేర్కొన్నారు. సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సభ లో రిటైర్డు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తిప్పన సిద్దులు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏ.జె.రమేష్, మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్, సిపిఐ నాయకులు రావులపల్లి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అరికెళ్ల తిరుపతిరావు, టి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు ఆకొజు సునీల్ కుమార్, మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి ఉద్యమం నుండి వామపక్ష భావాలవైపు మొగ్గచూపి మార్క్సిస్టు ఉద్యమంలోకి వచ్చినట్లు తెలిపారు. 2005లో పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికై 2005 నుంచి 2017 వరకు ఉత్తమ పార్లమెంటేరియన్ గా గుర్తింపు పొందినట్లు వారు పేర్కొన్నారు. సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా భారతదేశంలో మార్క్సిస్టు ఉద్యమాన్ని అనేక ఆటంకాలను అధిగమించి ముందుకు నడి చెప్పారు. దేశ రాజకీయాలలో సెక్యులరిజం ను కాపాడేందుకు విశేషమైన కృషి చేశారని గుర్తు చేశారు. 2004 లో యుపిఎ ప్రభుత్వ హయం లో కామన్ మినిమం ప్రోగ్రాం తయారుచేయడం లో ఏచూరి ది ముఖ్య పాత్ర అని పేర్కొన్నారు. తన మేధోశక్తితో దేశ రాజకీయాలలో ఒక చెరగని ముద్ర వేశారని కొనియాడారు. అంతర్జాతీయ రాజకీయాలలో తనదైన శైలి ప్రదర్శించారని అన్నారు. క్యూబా అధ్యక్షుడు ఫెడరల్ కాస్ట్రోతో నిరంతరం చర్చలు చేసేవారని అన్నారు. ఆదర్శవంతమైన జీవనాన్ని సాగిస్తూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు సాగిన ధీరోదాత్తుడు కామ్రేడ్ ఏచూరి అని అన్నారు. కామ్రేడ్ ఏచూరి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బి .నర్సారెడ్డి వందన సమర్పణ చేశారు. ముందుగా కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటా పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.సంతాప సభలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రామలింగేశ్వర రావు, ఐలు జిల్లా అధ్యక్షులు ఎం వి ప్రసాద్ రావు, ప్రముఖ వ్యాపారవేత్త పల్లంటి దేశప్ప, కొండ రెడ్డి సంఘం జాతీయ నాయకులు ముర్ల రమేష్,లిటిల్ ఫ్లవర్స్ స్కూల్ చైర్మన్ సాయి సూర్య తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో భద్రాద్రి ఆదివాసి సమితి నాయకులు పూనం వీరభద్రం, రవి వర్మ, కృష్ణ, సిటీ కేబుల్ అధినేత కోడూరు సత్యనారాయణ, యుటిఎఫ్ నాయకులు ఏ వెంకటేశ్వర్లు, విజయ్ మాల మహానాడు నాయకులు దాసరి శేఖర్, అల్లాడి పౌల్ రాజ్, మైనారిటీ నాయకులు మునాఫ్, రోటరీ క్లబ్ అధ్యక్షులు రమేష్, బాలాజీ, సిపిఎం పట్టణ నాయకులు సున్నం గంగా, వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి, డి సీతాలక్ష్మి జీవనజ్యోతి, నాగరాజు , శ్రీను లక్ష్మణ్ భూపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఐసిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ

### తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిలేటి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్ 14: జడ్చర్ల :ప్రపంచంలోని ఇన్సూరెన్స్ కార్పొరేషన్లలో అత్యంత అగ్రగామిగా నిలిచిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను సురక్షితంగా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మద్దిలేటి అన్నారు. శనివారం జడ్చర్ల ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో నిర్వహించిన యూనియన్ బ్రాంచ్ సర్వసభ్య సమావేశానికి మద్దిలేటి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో నెలకొని ఉన్న క్లిష్ట పరిస్థితులు ఇన్సూరెన్స్ రంగానికి గొడ్డలి పెట్టులా ఉన్నాయని, ఈ పరిస్థితుల్లో ఎల్ఐసి ఆఫ్ ఇండియాను సంరక్షించుకోవడం తప్పనిసరి అని ఆయన అన్నారు. దేశ ఆర్థిక రంగానికి ఎల్ఐసి ఆఫ్ ఇండియా ఆయువు పట్టు లాంటిదని, ఇలాంటి సంస్థను ప్రస్తుతం దేశంలో అధికారంలో ఉన్న ప్రజా వ్యతిరేక,ఉద్యోగ వ్యతిరేక ఎన్డీఏ ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తున్నదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, ఉద్యోగ వ్యతిరేక చర్యలను అడ్డుకోవాలని, అప్పుడే ఎల్ఐసికి మనుగడ ఉంటుందని అందుకోసం అందరూ ఏకమై ఐకమత్యంతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యాలయానికి వచ్చే పాలసీదారులు, ఏజెంట్లు, డెవలప్మెంట్ ఆఫీసర్లు అందరూ కూడా ఉద్యోగులకు కష్టమర్ల లాంటి వారేనని అందరికీ మంచి సేవలు అందించి ఆదర్శవంతమైన ఉద్యోగులుగా నిలవాలని మద్దిలేటి కోరారు. ఈ సందర్భంగా యూనియన్ జడ్చర్ల బ్రాంచ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

బ్రాంచ్ అధ్యక్షుడిగా డి.వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా బి.శ్రీనివాసులు, కోశాధికారిగా సాబేర్, సంయుక్త కార్యదర్శిగా వి. ప్రశాంత్, శ్రీకాంత్, ఉమెన్ సబ్ కమిటీ మెంబర్ గా బి.ఝాన్సీలు ఎంపికయ్యారు. ఈ సంవత్సరం పదవీ విరమణ చేయబోయే ఎల్ఐసి సీనియర్ ఉద్యోగి కె.నర్సింలుకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ నాయకులు యాదగిరి రావు, రాజేశ్వర్, రామ్మోహన్, లియాపీ నాయకులు రంగ రాములు,శోభన్ బాబు, బ్రాంచ్ నాయకులు యాదిరెడ్డి,నిర్మల,పావని తదితరులు పాల్గొన్నారు.

## వీవోఏ ల వేతనాలు పెంచాలి

### ప్రభుత్వానికి వీవోఏలపై స్పష్టమైన వైఖరి లేదు
### - మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: వీవోఏ ల వేతనాలు పెంచి వారి డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ, వరంగల్ జిల్లాల వీవోఏ ల ముఖ్య సమావేశం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాయలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా సంఘాలకు, ప్రభుత్వ అధికారులకు, ప్రజలకు అనుసంధానంగా విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్(వీవోఏ)లు పనిచేస్తున్నారని అన్నారు. వీవోఏ, ఆర్పీల వేతనాన్ని రూ.25 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. వీవోఏ లపై అధిక పని భారం మోపుతున్నారని, కానీ వారి శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదని అన్నారు. గతంలో ప్రస్తుత మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు వీవోఏ లకు రూ.26 వేల వేతనాలు ఇవ్వాలని నాడు డిమాండ్ చేశారని, అదే ఆలోచనతో ఇప్పుడు వీవోఏ లకు అధిక వేతనాన్ని అందించేందుకు కృషి చేయాలని.. వేతనాలు పెంచి, పని భారం తగ్గించాలని కోరారు. ఈ ప్రభుత్వానికి వీవోఏలపై ఒక స్పష్టమైన వైఖరి లేదని విమర్శించారు. వీవోఏ లు వారి న్యామమైన హక్కుల సాధనకు ఉద్యమించాలని, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ గౌరవ అధ్యక్షులు రూప్‌సింగ్, రాష్ట్ర అధ్యక్షులు మారిపల్లి మాధవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మచ్చందర్, రాష్ట్ర కోశాధికారి తిరుపతి, హనుమకొండ జిల్లా కన్వీనర్ నాయిని రవి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు భిక్షపతి, వరంగల్ జిల్లా అధ్యక్షులు రమేష్, వీవోఏ లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పేద ప్రజలకు అందజేయాలి





### బిఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్

వాయిస్ టుడే మహబూబ్ నగర్, జిల్లా సెప్టెంబర్ 14: పాలమూరు పట్టణంలో పేద ప్రజలు, వికలాంగులని చూడకుండా వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సుమారు 75 ఇండ్లను కూల్చివేశారు. వారికి వెంటనే బిఆర్ఎస్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని మాజీ మంత్రి కేటీఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం అవంచ గ్రామంలో మాజీ మంత్రి కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ తదితరులు ఇటీవల మరణించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా రెడ్డి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుంచి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి స్వగృహం నేరేళ్లపల్లి గ్రామంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నువ్వు పాలమూరు బిడ్డ అయితే 90 శాతం పూర్తయిన పాలమూరు రంగారెడ్డిని వెంటనే పూర్తి చేయాలని అన్నారు.పాలమరురంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి. కేసీఆర్ కు పేరు వస్తుందని పాలమూరు రంగారెడ్డిని పూర్తి చేయకుండా వదిలేశారని ఆరోపించారు. కాంట్రాక్టు కమిషన్ల కోసమే ఆంధ్ర కాంట్రాక్టర్లకు పనులు అప్పజెప్పారని గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం మెగా ఇంజనీరింగ్ కన్స్ట్రక్షన్ కంపెనీకి, ప్రస్తుత రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన కాంట్రాక్ట్ ఏజెన్సీకి పనులు అప్పగించారని మండిపడ్డారు. త్వరలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పర్యటన షురూ చేస్తామన్నారు. తమ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


# అన్ని దానాలలోకెళ్ల అన్నదానం మహాదానం

## - ఏ.ఎస్.ఐ మామిడాల సూర్యనారాయణ



ముదిగొండ మండలం సెప్టెంబర్ 14 వాయిస్ టుడే : ముదిగొండ మెయిన్ సెంటర్లో వడ్డెం పిచ్చయ్య కాంప్లెక్స్ గణేష్ ఉత్సవాలు సందర్భంగా అన్నదానంకు ముఖ్య అతిధిగా ముదిగొండ ఏ.ఎస్.ఐ మామిడాల సూర్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని, గ్రామాలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.యువత సామాజిక అవగాహన కలిగి ఉండాలని, యువత తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. యువత ముందడుగు వేస్తే విజయమే తప్ప అపజయము అనే మాట ఉండబోదని వెల్లడించారు. యువతకు తన సంపూర్ణ సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు, స్థానిక నాయకులు, మల్లారపు ఉపేందర్ గౌడ్ ముదిగొండ మండల యూత్ లీడర్ ,సామినేని నాగేశ్వరావు జనని స్టూడియో, బంక మల్లయ్య, మంకెన దామోదర్, మందరపు ఉపేంద్రయ్య, రంగయ్య, బాబు, శ్రీనివాసరావు,చింతేటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ గణేష్ మండలి వారి ఆధ్వర్యంలో గణేశుడికి 51 రకముల ప్రసాదములు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 14 2024 (వాయిస్ టుడే) : కన్నాలబస్తి 2వ వార్డు గిర్ని లైన్ ఫ్రెండ్స్ యూత్ గణేష్ మండలి వారి ఆధ్వర్యంలో 8వ రోజు గణేష్ ఉత్సవములలో భాగంగా కాలని వాసులు భక్తులు స్వామి వారికి సుమారు 51 రకముల ప్రసాదములు సమర్పించినారు. ఇట్టి కార్యక్రమంలో గణేష్ మండలి కమిటీ సభ్యులు, కాలని వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తితో పూజలు నిర్వహించినారు.

## గోవింద నామస్మరణతో మారుమోగిన శ్వేతార్క ఆలయం

### ఘనంగా ప్రారంభమైన ఏకాహము

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: జిల్లాలోని కాజీపేటలో గల స్వయంభు శ్రీ శ్వేతార్క మూలగణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో జరుగుతున్నటువంటి 2024 గణపతి నవరాత్రి కల్యాణ మహోత్సవాలలో భాగంగా శనివారం ఆలయంలో శ్వేతార్క గణపతికి విశ్వక్సేనారాధన నిర్వహించారు. ఇందులో భాగంగా గిరిధర స్వామి ఆధ్వర్యంలో 108 మంది భక్తులు విష్ణు సహస్రనామ పారాయణం, గోవింద నామములు, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. 108 మంది భక్తులు చదివిన గోవింద నామాలతో ఆలయమంతా మారుమోగింది. అనంతరం ఆలయ దీక్షా గురు స్వామి దేవుళ్ళపల్లి సదానందం నేతృత్వంలో దీక్షా స్వాములు ఏకాహమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ వైదిక నిర్వాహకులు రాధాకృష్ణశర్మ మాట్లాడుతూ 24 గంటల పాటు గణపతి నామ సంకీర్తన ఉంటుందని కలియుగంలో నామస్మరణ వల్లనే ముక్తి లభిస్తుందని భక్తులు దీక్షా స్వాములు ఈ నామ సంకీర్తనలో పాల్గొనడం వలన స్వామివారి సంపూర్ణ అనుగ్రహం తపోఫలం లభిస్తుందని తెలిపారు. జోషి మల్లికార్జున శర్మ, బెజవాడ అనంత చార్యుల ఆధ్వర్యంలో సుదర్శన హోమ కార్యక్రమం నిర్వహించారు. హోమానంతరం భక్తులకు ఆలయంలోని అన్నపూర్ణ భవనంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల ఇన్చార్జి తుమ్మ శ్రీనివాస్, సునంద, ఉమారాణి, కల్పన, అరుణ, రాజిరెడ్డి, రాజేష్ స్వామి, హర్ష స్వామి, కళ్యాణ్ గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## స్టాల్ పొందిన వారు అగ్రిమెంట్ చేసుకోవాలి



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 14 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన సముదాయంలో స్టాల్ పొందిన లబ్ధిదారులు సెప్టెంబర్ 16వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు పది వేల రూపాయలు, 100 రూపాయల బాండుతో ఒప్పంద అగ్రిమెంట్ చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్ తెలిపారు. అగ్రిమెంట్ చేసుకోని వారు అనర్హులుగా ప్రకటించబడతారని వెల్లడించారు. భవన సముదాయంలో విక్రయాలు ప్రారంభమైన తర్వాత మార్కెట్ చుట్టుప్రక్కల విక్రయాలు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మంత్రి తుమ్మలను కలిసిన టేస్కాబ్ చైర్మెన్ మార్నెనీ

### అర్హత గల ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తా: మంత్రి తుమ్మల



వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ను తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు శనివారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రుణమాఫి అమలు, కొత్త పంట రుణాలపై మరియు సాంకేతిక కారణాలతో రుణమాఫీ జరగని రైతులకు త్వరగతిన రుణమాఫీ అయ్యాలే చూడాలని మంత్రికి విన్నవించగా సానుకులంగా స్పందించిన మంత్రి తుమ్మల త్వరలోనే అర్హత గల ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని హామీనిచ్చారు. మంత్రిని కలిసిన వారిలో టేస్కాబ్ వైస్ ఛైర్మెన్ కొత్తకురుమ సత్తయ్య, టేస్కాబ్ డైరక్టర్లు బోజారెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ రెడ్డి ఉన్నారు.



## బాయిజమ్మ సాయి గణేష్ మండపం వద్ద మహా అన్నదానం

### సాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

### అధిక సంఖ్యలో హాజరైన భక్తులు, సేవకులు, కాలనీ ప్రజలు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 14 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీలో గల సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ భవన్ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శనివారం మహా అన్నదానం నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి ల ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు కాగా ట్రస్టు ఆధ్వర్యంలో గత ఎనిమిది రోజులుగా గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి వివిధ ప్రసాదాలను సమర్పించారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి మాట్లాడుతూ తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే నవరాత్రి ఉత్సవాలలో ఒక రోజు అన్నదానాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్- రాజేశ్వరి, సేవకులు, భక్తులు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.



## కొంగాల చెరువును సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

భద్రాచలం, సెప్టెంబర్ 14 ( వాయిస్ టు డే ) భద్రాచలం నియోజకవర్గ పరిధి లోని వాజేడు మండలం కొంగాల చెరువును శనివారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సందర్శించారు. అక్కడ ప్రజలు చెరువు కట్ట పైన రోడ్డు నాణ్యతగా లేదని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి నాణ్యతగా వేయాలని మరమ్మత్తులను వెంటనే ప్రారంభించాలని ఎంఎల్ఏ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రసాద్ బాబు, బోదబొయిన కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్, మాజీ సర్పంచ్, మండల సేవాదళ్ అధ్యక్షులు రాంబాబు, సేవాదళ్ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, సేవాదళ్ ప్రధాన కార్యదర్శి రాంబాబు, సేవాదళ్ అధికార ప్రతినిధి కోర్స సుమన్ , సేవాదళ్ గౌరవ ప్రతినిధి తాటి సమ్మయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఖజవాలి, వాజేడు మండల మాజీ సర్పంచ్ ఆదినారాయణ, గొడ్డె శరత్ తదితరులు పాల్గొన్నారు...



## ముదిగొండలో పర్యటించిన మల్లు నందినమ్మ

ముదిగొండ మండలం సెప్టెంబర్ 14 వాయిస్ టుడే : మండల కేంద్రమైన ముదిగొండలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినమ్మ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ముదిగొండలోని మాజీ జడ్పీటీసీ బుల్లెట్ బాబు నివాసంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వికలాంగులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇరవై ట్రై సైకిల్లను పంపిణీ చేసారు. అనంతరం మండంలోని వివిధ గ్రామలలో గణేష్ నవరాత్రులు ఉత్సవాలు సందర్భంగా అయా గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేయనున్నారు. మల్లు నందినమ్మతో ముదిగొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.



## గణేష్ మండపంలో మహా అన్నదాన కార్యక్రమం

వాయిస్ టుడే, కాజీపేట: కాజీపేట 47వ డివిజన్ బాపూజీ నగర్ మెయిన్ రోడ్ లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సందెల విజయ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్, సత్యవరం మధుకర్, కాలేశ్వరం వంశీనాథ్, కొంకటి దయాకర్, బంగారు నవీన్, గబ్బినతులసి కృష్ణ, బంగారు సతీష్, మోతిలాల్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.ద

## యాదాద్రి నృసింహుని సేవలో బీజేపీ జాతీయ నేతలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి సేవలో బీజేపీ తెలంగాణ ఇన్చార్జి అభయ్ పాటిల్,మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు.స్వామివారిని దర్శించుకున్నారు వారికి అర్చకులు వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేసి స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు.. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బీజేపీ నాయకులు ప్రవీణ్ కుమార్,రచ్చ శ్రీనివాస్ తదితరలు పాల్గొన్నారు.

